RNI Regd. No. TELTEL/2023/86207

# గరుడ వార్త

తెలుగు దినపత్రిక

www.garudavarthanews.com
www.garudavarthanews.in

మేడ్చల్ మల్కాజ్గిరి | సంపుటి : 2 సంచిక : 99 | శుక్రవారం, మే 17, 2024 | పేజీలు : 4

### కేదార్ నాథ్ మందిరం సమీపంలో మొబైల్ ఫోన్లపై నిషేధం

**ఉత్తరాఖండ్:** చార్ ధామ్ యాత్ర ఉత్తరాఖండ్ లో కొనసాగుతున్నది. కేదార్ నాథ్ మందిరం సమీపంలో 50 మీటర్ల మేర మొబైల్ ఫోన్లను ఉపయోగించకుండా నిషేధం విధించారు. భక్తులు ఎలాంటి ఇబ్బంది లేకుండా దర్శనం చేసుకునేందుకు వీలుగా ఈ నిషేధం విధించారు. ఈ నిషేధాన్ని, జరిమానాలను ఖచ్చితంగా అమలు చేయనున్నట్టు ఉత్తరాఖండ్ ప్రధాన కార్యదర్శి రాధా రతూరీ ప్రకటించారు. చార్ ధామ్ యాత్రకు సంబంధించి ఉత్తరాఖండ్ ప్రభుత్వం కొత్త మార్గదర్శకాలను జారీ చేసింది. నాలుగు పుణ్య క్షేత్రాలను దర్శించుకునేందుకు ఆన్ లైన్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి.

## మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్.... కిడ్నాప్..

### ఆందోళనలో కుటుంబసభ్యులు



**మల్కాజిగిరి:** హైదరాబాద్‌లో మల్కాజిగిరి బీజేపీ కార్పొరేటర్ శ్రవణ్ కిడ్నాప్ కలకలం సృష్టించింది. గురువారం సాయంత్రం ఆనంద్‌బాగ్‌లోని తన కార్యాలయం నుంచి గుర్తు తెలియని వ్యక్తులు ఆయన్ను ఎత్తుకెళ్లారు. దుండగులు ఇన్నోవా, బొలెరో వాహనాల్లో వచ్చి కార్పొరేటర్ శ్రవణ్‌ను తీసుకెళ్లినట్లు సీసీ కెమెరాల ద్వారా తెలుస్తోంది. కార్పొరేటర్ కిడ్నాప్‌పై ఆయన కుటుంబసభ్యులు, పార్టీ కార్యకర్తలు ఆందోళన చెందుతున్నారు. హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులే కార్పొరేటర్ శ్రవణ్‌ను అదుపులోకి తీసుకుని ఉంటారని తెలుస్తోంది. అయితే దీనిపై మాత్రం పోలీసు శాఖ స్పందించలేదు.
కాగా, ఒకవేళ పోలీసులే అదుపులోకి తీసుకుంటే దీనిపై ముందస్తుగా సమాచారం అందించాల్సిన అవసరం లేదా? అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇక కార్పొరేటర్ శ్రవణ్ కిడ్నాప్‌పై ఆయన తండ్రి రాంబాబు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం.



## 'సీతమ్మవారి జన్మస్థలంలో ఆలయం నిర్మిస్తాం'

సీతామఢి: బీహార్‌లోని సీతామఢిలో సీతమ్మవారి కోసం ఒక బ్రహ్మాండమైన ఆలయాన్ని బిజెపి నిర్మిస్తుందని కేంద్ర హోం మంత్రి అమిత్ సా గురువారం ప్రకటించారు. సీతామఢిలో గురువారం ఒక ఎన్నికల ప్రచార సభలో ఆయన ప్రసంగిస్తూ బిజెపి ఓటు బ్యాంకుకు భయపడదని చెప్పారు. అయోధ్యలో ప్రధాని నరేంద్ర మోడీ రామాలయాన్ని నిర్మించారని, ఇక సీతమ్మవారి జన్మస్థానంలో ఆమెకు ఒక గొప్ప స్మారకాన్ని నిర్మించవలసి ఉందని ఆయన చెప్పారు. రామాలయానికి దూరంగా ఉన్నవారు ఈ పనిచేయలేరని, సీతమ్మవారి జీవితం తరహాలోనే ఆదర్శవంతమైన ఆలయాన్ని నిర్మించగల శక్తి ప్రధాని మోడీకి, బిజెపికి మాత్రమే ఉందని ఆయన అన్నారు. బీహార్‌లోని 40 లోక్‌సభ నియోజకవర్గాలలో ఒకటైన సీతామఢిలో మే 30న ఐదవ దశ ఎన్నికల సందర్భంగా పోలింగ్ జరగనున్నది. ఇండియా కూటమిలో భాగమైన రాష్ట్రీయ జనతా దళ్(ఆర్‌జెడి) అధినేత లాలూ ప్రసాద్ యాదవ్‌పై అమిత్ షా ధ్వజమెత్తుతూ తన కుమారుడు తేజస్వి యాదవ్‌ను ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చోపెట్టేందుకు లాలూ నేడు వెనుబడిన తరగతులను వ్యతిరేకించే కాంగ్రెస్ ఒడిలో కూర్చున్నారని ఆరోపించారు.

### దేశవ్యాప్తంగా అల్లర్ల సృష్టికి...

## కాంగ్రెస్, ఎస్‌పి యత్నం

ఆజంగఢ్(యుపి): పౌరసత్వ సవరణ చట్టం(సిఎఎ) కింద శరణార్థులకు పౌరసత్వాన్ని అందచేయడం ప్రారంభమైందని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. ఈ చట్టం గురించి అబద్ధాలు ప్రచారం చేస్తూ దేశంలో అల్లర్లు సృష్టించడానికి కాంగ్రెస్, సమాజ్‌వాది పార్టీ(ఎస్‌పి) ప్రయత్నించాయని మోడీ ఆరోపించారు. ఆజంగఢ్‌లోని లాల్‌గంజ్ ప్రాంతంలో గురువారం ఒక ఎన్నికల ప్రచార సభలో ప్రధాని మోడీ ప్రసంగిస్తూ సిఎఎ కింద శరణార్థులకు పౌరసత్వం ఇచ్చే పని ప్రారంభమైపోయిందని, సుదీర్ఘకాలంగా వీరంతా దేశంలో శరణార్థులుగా జీవిస్తున్నారని, మత ప్రాతిపదికన చేసిన దేశ విభజనకు వీరంతా బాధితులని అన్నారు. ఈ శరణార్థులను కాంగ్రెస్ ఏనాడూ పట్టించుకోలేదని ఆయన విమర్శించారు. సిఎఎ పేరిట అబద్ధాలను వ్యాప్తి చేసేందుకు కాంగ్రెస్, ఎస్‌పి ప్రయత్నించాయని ఆయన అన్నారు. ఉత్తర్ ప్రదేశ్‌తోసహా దేశవ్యాప్తంగా అల్లర్ల సృష్టికి ఆ రెండు పార్టీలు ప్రయత్నించాయని ఆయన ఆరోపించారు. సిఎఎని రద్దు చేస్తామని ప్రతిపక్ష ఇండియా కూటమికి చెందిన నాయకులు చెబుతున్నప్పటికీ అది ఎవరికీ సాధ్యం కాదని ప్రధాని స్పష్టం చేశారు.
మీరంతా మోసగాళ్లని, మతం మంటల్లో దేశం తగలబడిపోయేందుకు మీరే కారకులని ప్రతిపక్షాలను ఉద్దేశించి ప్రధాని ఆరోపించారు. మీరు ఏం చేసినా సిఎఎని మాత్రం తొలగించలేరని ఆయన తేల్చి చెప్పారు.



## రైతుల కోసం రోడ్డెక్కిన బిఆర్ఎస్

హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వ రైతాంగ వ్యతిరేక చర్యలకు నిరసనగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పిలుపు మేరకు గురువారం రాష్ట్ర వ్యాప్తంగా అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. రైతులు, బీఆర్ఎస్ శ్రేణులు నిరసన కార్యక్రమాల్లో స్వచ్ఛందంగా పాల్గొన్నారు. నల్లబ్యాడ్జీలు ధరించి ప్రభుత్వ కార్యాలయాలు, రహదారులపై ధర్నా చేపట్టారు. వడ్లకు రూ. 500ల బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రభుత్వ తీరు మారకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కాగా, కొనుగోలు కేంద్రాల్లో ఇప్పటికీ వడ్లు కుప్పలుగా ఉన్నాయని.. వీటిని కొనకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందని.. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ధ్వజమెత్తారు. ఎన్నికలైపోయిన తర్వాత వరికి క్వింటాలుకు రూ. 500 బోనస్ ప్రకటించిన ప్రభుత్వం.. ఇప్పుడు సన్న వడ్లకు




మాత్రమే బోనస్ ఇస్తామని చెబుతూ రైతులను మోసం చేసిందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే గురువారం అన్ని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టాలంటూ ఆయన ఇచ్చిన పిలుపు మేరకు నిరసనలు కొనసాగుతున్నాయి.

## వర్షాలపై ఫిర్యాదులు వస్తే తక్షణమే స్పందించాలి : సీఎం రేవంత్

హైదరాబాద్‌తో పాటుగా తెలంగాణ వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. వర్షం పడుతున్న సమయంలోనే సీఎం రేవంత్‌రెడ్డి సచివాలయానికి వెళ్లారు. అన్ని విభాగాల అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ మేరకు హైదరాబాద్ నగరంతో పాటు రాష్ట్రంలో వర్షం ప్రభావం ఉన్న ప్రాంతాలపై ఆయన ఆరా తీశారు. వర్షాలు, వర్షం తర్వాత ఏర్పడే పరిస్థితులపై అధికారులతో చర్చించారు. హైదరాబాద్ నగరంలో ఇటీవల పడ్డ వర్షాల నేపథ్యంలో చోటుచేసుకున్న విషాద ఘటనల గురించి కూడా చర్చించారు. అలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. వర్షం కురుస్తున్న ప్రాంతాల్లో అదికారులు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలన్నారు. ఏవైనా ఫిర్యాదులు వస్తే తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు సీఎం రేవంత్‌రెడ్డి. ఈ సమీక్షలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సంబంధిత అధికారులు ఉన్నారు. హైదరాబాద్‌లో భారీ వర్షం కురుస్తుండటంతో పలు ప్రాంతాల్లో రోడ్లు జలమయమయ్యాయి. ఆర్టీసీ క్రాస్ రోడ్స్, బంజారాహిల్స్, సచివాలయం, అమీర్ పేట, కూకట్‌పల్లి, హిమయత్ నగర్, బషీర్‌బాగ్ తదితర ప్రాంతాల్లో రోడ్లు జలమయమయ్యాయి. పలు ప్రాంతాల్లో మోకాలు లోతు వరకు నీరు నిలిచింది. దాదాపుగా ఉద్యోగస్తులు అంతా ఆఫీసుల నుంచి ఇళ్లకు తిరిగు పయనం అవుతున్న సమయం కావడంతో.. నగరంలో పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ అయింది.

## లోక్ సభ ఎన్నికల్లో బీజేపీకి 12 స్థానాలు: ఈటల



హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వంపై తక్కువ సమయంలోనే వ్యతిరేకత వచ్చిందని బీజేపీ నేత ఈటల రాజేందర్ అన్నారు. దేశ ప్రజలకు నాయకత్వం వహించే సత్తా బీజేపీకి మాత్రమే ఉందన్నారు. దేశంలో ఎక్కడకు వెళ్లినా మోదీ కావాలని అంటున్నారని పేర్కొన్నారు. పట్టభద్రులు కూడా మోదీ వైపే చూస్తున్నారన్నారు. నల్గొండ-ఖమ్మం-కరీంనగర్ గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి ప్రేమేందర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. తెలంగాణ యువత ప్రధాని మోదీ పట్ల ఆకర్షితులయ్యారన్నారు. కాంగ్రెస్ పార్టీ అమలు సాధ్యం కాని హామీలతో అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. ఇటీవల జరిగిన లోక్ సభ ఎన్నికల్లో బీజేపీకి 12 స్థానాలు రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. నల్గొండ స్థానం నుంచి అత్యధిక మెజార్టీతో గెలవబోతున్నామని జోస్యం చెప్పారు.

### 2025లో అమిత్ షాను...

## ప్రధానిని చేసేందుకు మోడీ డిసైడ్ : కేజ్రీవాల్



లక్నో: 2025లో అమిత్ షాను ప్రధానిని చేసేందుకు మోడీ నిర్ణయించుకున్నారని కేజ్రీవాల్ ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ చెప్పారు. 2025, సెప్టెంబర్ 17 నాటికి ప్రధాని మోడీకి 75 ఏళ్లు నిండుతాయన్నారు. అమిత్ షాను తన వారసుడిగా ప్రకటించాలని, సెప్టెంబర్ 17న ఆయనను ప్రధానమంత్రిని చేయాలని మోడీ నిర్ణయించుకు న్నారని చెప్పారు. 75 ఏళ్ల తర్వాత తాను పదవీ విరమణ చేయనని ప్రధాని మోడీ ఇంకా చెప్పలేదని.. మోడీనే ఈ నిబంధన పెట్టారని, ఆయన ఈ నియమాన్ని పాటిస్తారని తనకు పూర్తి నమ్మకం ఉందని కేజ్రీవాల్ అన్నారు. గురువారం లక్నోలో సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్ తో కలిసి కేజ్రీవాల్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ రోజు, తాను లక్నోలో భారత కూటమికి ఓటు వేయాలని యూపి ఓటర్లను అభ్యర్థించడానికి వచ్చానన్నారు. ముఖ్యంగా నాలుగు విషయాల గురించి మాట్లాడాలను కుంటున్నానన్నారు. ముందుగా, అమిత్ షాను ప్రధానమంత్రిని చేయడానికి ప్రధాని మోడీ ఈ ఎన్నికలలో అడుగుతున్నారని చెప్పారు. రెండవది, బీజేపీ అధికారంలోకి వస్తే, 2-3 నెలల్లో సీఎం యోగి ఆదిత్యనాథ్‌ను తన పదవి నుండి తొలగిస్తారని తెలిపారు. మూడవది, బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే రాజ్యాంగాన్ని మార్చబోతున్నారని.. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు తొలగిస్తారని చెప్పారు. నాల్గవది, జూన్ 4వ తేదీన భారత కూటమి అధికారంలోకి వస్తోందని కేజ్రీవాల్ ఆశాభావం వ్యక్తం చేశారు. బీజేపీ మరోసారి కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశం లేదని కేజ్రీవాల్ చెప్పారు. ఈసారి బిజెపికి 220 లోపే ఎంపీ సీట్లు వస్తాయన్నారు. ఈ ఎన్నికల్లో హర్యానా, ఢిల్లీ, పంజాబ్, కర్ణాటక, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్, యుపి, బీహార్, జార్ఖండ్, రాజస్థాన్ వంటి రాష్ట్రాల్లో బీజేపీ సీట్లు తగ్గబోతున్నాయని చెప్పారు. భారత కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతోందని కేజ్రీవాల్ ధీమా వ్యక్తం చేశారు.

# సంపాదకీయం

## అభివృద్ధి అంశాలు లేకుండానే ఎన్నికలు....

70 శాతం సీట్లకు పైగా స్థానాలకు లోక్‌సభ ఎన్నికలు పూర్తికాగా, ఎన్నికల ప్రచారం గతి తప్పుతున్నట్టు స్పష్టం అవుతుంది. ఎన్నికల్లో ప్రజాతీర్పుపై ఎంతో భరోసాతో ప్రచారం ప్రారంభించిన కీలక నేతలు ఆత్మరక్షణలో పడి తమ రాజకీయ మనుగడ కోసం విలువలకు తిలోదకాలిస్తున్నట్లు స్పష్టం అవుతున్నది. 'ఇండియా' కూటమి ద్వారా నరేంద్ర మోడీ ప్రభంజనాన్ని అడ్డుకోగలననే ధీమాతో ఎన్నికల ప్రచారం ప్రారంభించిన కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఇప్పుడు తమ కుటుంబానికి బలీయమైన రెండు నియోజకవర్గాలలో ఎక్కడినుండి పోటీ చేయాలో తేల్చుకోలేక, చివరకు ఒక చోట నుండి పోటీ చేస్తున్న దృశ్యం కనిపిస్తున్నది. 1980 నుండి గాంధీ కుటుంబానికి కంచుకోటగా ఉండటమే కాకుండా వరుసగా ఐదుసార్లు సోనియా గాంధీని ఎన్నుకున్న రాయబరేలి కేవలం సురక్షిత స్థానం అని మాత్రమే ఎంచుకొన్నట్లు స్పష్టం అవుతుంది. వరుసగా ఐదోసారి ఎన్నికల్లో పోటీ చేస్తున్న రాహుల్ చెల్లెలు ప్రియాంక గాంధీని ఎన్నికల్లో దింపేందుకు ప్రధాని మోడీ చేస్తున్న 'కుటుంబ రాజకీయాలు' విమర్శలకు భయపడి వెనుకడుగు వేసినట్టు కూడా తెలుస్తున్నది. ఒక వంక ప్రధాని మోడీ ఎన్నికల ప్రచార సభలలో 'యువరాజు'(రాహుల్ గాంధీ)ని లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేస్తుండగా, ఆయన మాత్రం తన సీటు విషయంలో తికమక పడుతున్నట్లు వెల్లడవుతున్నది. ఎందుకంటె రాయబరేలి, అమేథీ సీట్లను గెల్చుకోవడం ద్వారా మాత్రమే ఉత్తర ప్రదేశ్‌లో కాంగ్రెస్ తన ఉనికి కాపాడుకోగలదు. వరుసగా కేంద్రంలో బిజెపి అధికారంలోకి వస్తే అనేక ప్రాంతీయ పార్టీల మనుగడ ప్రశ్నార్ధకం కాగలదు అనే అంశం ఈ సందర్భంగా పలువురి దృష్టిని ఆకర్షిస్తోంది. ఉంటె తమతో కలిసి ఉండాలి లేదా అటువంటి వారి ఉనికి ప్రశ్నార్ధకం కాగలదని హెచ్చరికలను ప్రధాని స్వయంగా ఇచ్చినట్లయింది. ఎన్నికల పొత్తుకోసం చేసిన ప్రయత్నాలు ఫలించకపోవడంతో జూన్ 4 తర్వాత ఒడిశాలో బిజెడి ఉనికి ప్రశ్నార్ధకం కాగలదని ఈ సందర్భంగా సంకేతం ఇవ్వడం గమనార్హం. తెలుగు రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలకు సైతం అటువంటి హెచ్చరికలు వెలువడుతున్నాయి. నేడు జెఎంఎం అధినేత హేమంత్ సోరేన్, ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ వంటి వారు ఇటువంటి హెచ్చరికలను ఖాతరు చేయకుండా కాంగ్రెస్‌తో పొత్తులు చేసుకున్న కారణంగానే జైళ్లలో గడపాల్సి వస్తుందని మరచిపోలేము. బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవిత సైతం అందుకోసమే జైలుకు వెళ్లాల్సి వచ్చిందని స్వయంగా కెసిఆర్ ఆరోపిస్తున్నారు. ఇటువంటి సవాళ్ళను కేజ్రీవాల్, ఉద్ధవ్ థాక్రే, శరద్ పవర్, హేమంత్ సోరెన్, కెసిఆర్ వంటి వారు ధైర్యంగా ఎదుర్కొనే ప్రయత్నం చేస్తున్నారు. మరోవంక ప్రధాని మోడీ ఎన్నికల ప్రచారం పాకిస్తాన్, ముస్లింల చుట్టూ తిరుగుతూ ఉండటం విస్మయం కలిగిస్తోంది. మన సరిహద్దుల్లో ఇంకా రెచ్చగొట్టే విధంగా వ్యవహరిస్తూ అక్రమ నిర్మాణాలను సైతం చేబడుతున్న చైనా గురించి మాట్లాడే ధైర్యం చేయడం లేదు. కానీ రాహుల్ గాంధీ గెలుపొందాలని పాకిస్తాన్ కోరుకుంటుందని అంటూ అక్కడ అధికారం కోల్పోయిన ఇమ్రాన్ ఖాన్ మంత్రివర్గంలో పని చేసిన ఒకరి మాటలను పట్టుకొని ప్రచారం చేయడం గమనిస్తే తమ ప్రభుత్వ పనితీరు ఆధారంగా మరోసారి గెలుపొందగల నమ్మకం సడలుతుందా అనే ప్రశ్న తలెత్తుతుంది. సామ్ పిట్రో, మణిశంకర్ అయ్యర్ వంటి కాలంచెల్లిన నాయకులు ఎన్నికల సమయంలో చేస్తున్న బాధ్యతారహిత వ్యాఖ్యలు పార్టీని ఇరకాటంలో పడవేస్తున్నా బిజెపికి బలమైన ప్రచార ఆయుధాలు సమకూరుస్తున్నా అటువంటి వారిని కట్టడి చేయడంలో రాహుల్ ఓ విధంగా నిస్సహాయంగా కనిపిస్తున్నారు. తనదారి తనదే గాని, మొత్తం పార్టీని తనతో తీసుకెళ్లడంలో మొదటి నుండి విఫలమవుతున్నారు. అందుకనే రాహుల్ నాయకత్వం సామర్ధ్యంపై కాంగ్రెస్‌లోనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. భారత్‌కు మాత్రమే కాకుండా అనేక దేశాలకు ఆందోళనకరంగా మారిన చైనా ధోరణులను కట్టడి చేసేందుకు దృఢవైఖరిని అవలంబించలేకపోతున్నాము. ముఖ్యంగా వాణిజ్యలోటు ప్రతి ఏడాది పెరుగుతున్నా తగ్గించే ప్రయత్నం చేయలేకపోయాము. కీలక రంగాలలో చైనా పై ఆధారపడటం జాతీయ భద్రతకు ప్రమాదరకరమనే హెచ్చరికలను పట్టించుకోలేక పోతున్నాం. భారత్ అని బూచిని చూపి పాకిస్తాన్‌లో ఇప్పటి వరకు రాజకీయాలను శాసిస్తూ వస్తున్న సైన్యం ఆధిపత్యానికి గండిపడుతోంది. కానీ భారత్ నాయకత్వం మాత్రం పాకిస్తాన్ బూచి చూపిస్తూ ఇక్కడ తమ రాజకీయ వైఫల్యాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నది. దాదాపు అన్ని రాజకీయ పార్టీలలో తమ నాయకత్వంపై ఓ విధమైన 'అసహనం', 'అవిశ్వాసం' వెల్లడి కావడం నేడు భారత రాజకీయ రంగం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యగా భావించవచ్చు. బిజెపి అభ్యర్ధులలో నాలుగోవంతు మంది ఎన్నికల సమయంలో పార్టీలో చేరినవారే. నిన్నటి వరకు తాము అవినీతిపరులుగా, ప్రజావ్యతిరేకమైన వారుగా విమర్శలు కురిపించిన వారి విజయం కోసం ఇప్పుడు తామెందుకు పని చేయాలనే నిర్లిప్తత ఆ పార్టీ శ్రేణులలో వ్యక్తం అవుతుంది.

# ఎవరి అంచనాల్లో వారే




**కరీంనగర్, మే :** ఉత్కంఠ భరితంగా సాగిన కరీంనగర్ పార్లమెంటు ఎన్నికల్లో అభ్యర్థులు పోలింగ్ సరళిపై దృష్టి పెట్టారు. గత ఎన్నికల లాగానే ఇప్పుడు కూడ 72 శాతం వరకు పోలింగ్ నమోదు అయ్యింది. స్థిరంగా ఉన్న పోలింగ్ పైనా , గెలుపోటముల పైనా లోతుగా అధ్యయనం చేస్తున్నారు. పోలింగ్ సరళి తమ విజయానికి దోహదం చేస్తుందని మూడు ప్రధాన పార్టీల అభ్యర్థులు ధీమాని వ్యక్తం చేస్తున్నారు. కరీంనగర్ పార్లమెంటు పరిధిలో 72 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. గత ఎన్నికలలో కుడా ఇంచుమించుగా ఇదే పోలింగ్ శాతం నమోదు అయ్యింది. బిజేపి నుండి బండిసంజయ్, కాంగ్రెస్ నుండి వెలిచాల రాజేందర్ రావు, బిఅర్ఎస్ నుండి వినోద్ కుమార్ బరిలో ఉన్నారు. ఈ ముగ్గురు కూడా గెలుపుపై ధీమాని వ్యక్తం చేస్తున్నారు. ఈసారి గ్రామీణ ఓటర్లతో పాటు పట్టణ ఓటర్లు అసక్తిగా తమ ఓటు హక్కుని వినియోగించుకున్నారు. కౌంటింగ్?కి మరో ఇరవై రోజుల సమయం ఉన్న నేపథ్యంలో మరింత లోతుగా విశ్లేషణ చేపడుతున్నారు. బీజేపీ అభ్యర్థి బండిసంజయ్ కేంద్ర ప్రభుత్వం పథకాలు, మోడి మానియా ,తాను చేసిన అభివృద్ధి విజయానికి దోహదపడుతాయని భావిస్తున్నారు. అన్ని వర్గాల ప్రజలు బీజేపి అనుకూలంగా ఓటు వేశారని అ పార్టీ నేతలు భావిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేబట్టిన సంక్షేమ పథకాలు, అరుగ్యారంటీలు తమని ఆదరించాయని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. అంతేకాకుండా గ్రామీణ ప్రాంతంలో ఓటింగ్ పెరగడంతో తమకే అనుకూలంగా ఉందని ధీమాతో ఉన్నారు. క్షేత్రస్థాయిలో పనిచేసిన కార్యకర్తలు, నేతలతో మాట్లాడి ఇన్ పుట్ తెచ్చుకుంటున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలు, తమకు అనుకూలంగా ఉందని బిఅర్ఎస్ నేతలు భావిస్తున్నారు. ముఖ్యంగా రైతులు, కార్మికులు తమ పార్టీకే ఓటు వేశారని బిఅర్ఎస్ నేతలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ మూడు పార్టీలు పోలింగ్, బూత్?ల వారిగా నమోదు అయిన ఓట్లు, తమకి వచ్చిన ఓట్లపై అరా తీస్తున్నారు. అసెంబ్లీల వారిగా నమోదు అయిన పోలింగ్ శాతం అనుకూల, ప్రతికూల అంశాలపై కుడా చర్చిస్తున్నారు. అంతే కాకుండా అయా పార్టీల అధిష్టానం కూడా కరీంనగర్ పార్లమెంటుపై దృష్టి సారించి పోలింగ్ సరళీని తెలుసుకోవడంలో నిమగ్నం అయ్యింది. ఎన్ని అంచనాలు వేసినప్పటికి జూన్ నాలుగున అభ్యర్థుల భవితవ్యం తేలనుంది.

# టీచర్ల ప్రమోషన్ కు టెట్ గండం




**హైదరాబాద్, మే :** పార్లమెంటు ఎన్నికల అనంతరం ప్రభుత్వం ప్రమోషన్లు కల్పిస్తుందని ఎదురుచూస్తున్న ఉపాధ్యాయులకు టెట్ గండంగా మారింది. నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్ నిబంధనలను అనుసరించి టెట్లో తప్పనిసరిగా ఉత్తీర్ణత సాధిస్తేనే ప్రమోషన్లకు అర్హులు అన్న నిబంధన ఉపాధ్యాయుల పదోన్నతుల ఆశలపై నీళ్లు చల్లిందనడంలో అతిశయోక్తి లేదు. టీచర్ల పదోన్నతి, బదిలీల వ్యవహారం. ఉపాధ్యాయేతర ఉద్యోగులు క్రమంగా పదోన్నతులు పొందుతూ ఉన్నత స్థానాలకు చేరుతుంటే టీచర్లు మాత్రం కోర్టు కేసుల నేపథ్యంలో, గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా సుదీర్ఘకాలం ఎటువంటి పదోన్నతి లేక ఉన్న కేడర్లోనే పదవీ విరమణ చేస్తుండడం విచారకరం. పై కేడర్ ప్రమోషన్కు సంబంధించిన అన్ని అర్హతలు ఉన్నప్పటికీ దశాబ్దంపైగా జూనియర్ లెక్చరర్, డైట్ లెక్చరర్, ఎంఈఓ, డిప్యూటీ ఈవో వంటి తదితర పోస్టులతో పాటు పాఠశాల స్థాయి హెచ్ఎం, స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు కూడా ప్రమోషన్లు పొందలేకపోవడం శోచనీయం. ఉన్నత పాఠశాలల్లో చాలాచోట్ల హెడ్మాస్టర్ల పోస్టులు ఖాళీగా ఉండి ఇంచార్జీల పాలనలో స్కూల్స్ నడవడం, సబ్జెక్టు టీచర్ల కొరత ఉండడం వల్ల పిల్లలు ఆయా సబ్జెక్టులలో బోధన అందకపోవడం వంటి బోధనాపరమైన సమస్యలతో పాఠశాల విద్య సతమతమవుతున్నది. హైస్కూల్ స్థాయి పోస్టుల వరకు మేనేజ్ మెంట్ వారీగా పదోన్నతులు ఇవ్వడానికి, బదిలీలు నిర్వహించడానికి ప్రభుత్వం అంగీకరించి ప్రక్రియ ప్రారంభించింది. ఎనిమిది సంవత్సరాల తరువాత గత ఏడాది ఆగస్టులో ప్రభుత్వం పదోన్నతులకు షెడ్యూల్ విడుదల చేసింది. జోన్?-1లో ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్ క్యాడర్ వరకు పదోన్నతులు కల్పించిన ప్రభుత్వం కోర్టు కేసుల మూలంగా జోన్-?2లో పదోన్నతుల ప్రక్రియను నిలిపివేసింది. న్యాయస్థానం నుంచి పదోన్నతులకు గ్రీన్ సిగ్నల్ లభించడంతో ప్రభుత్వం ఎన్నికల తదుపరి పదోన్నతులు కల్పిస్తుంది అనుకుంటే ఇప్పుడు టెట్ అడ్డంకిగా మారింది. ఇప్పుడు రిటైర్మెంట్ కు దగ్గరగా ఉండి ఈ వయస్సులో టెట్కు సంసిద్ధులు కావడం సీనియర్లకు అసాధ్యం. పైగా ఇన్నేళ్లుగా ఏదో ఒక సబ్జెక్టుకు పరిమితమై ఆ సబ్జెక్టును బోధిస్తున్నవారు ఇప్పుడు అన్ని సబ్జెక్టులు అధ్యయనం చేయడం వాటిలో జ్ఞాన సముపార్జన చేయడం సాధ్యంకాని పని. ఇప్పుడు అకస్మాత్తుగా ఇంగ్లీషు, సైన్సు, గణితం, సోషల్ సబ్జెక్టులపై అవగాహన పెంచుకొని వాటిలో పరీక్ష రాయడం ఉత్తీర్ణత చెందడం గగన కుసుమమేనని చెప్పక తప్పదు. నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్ విద్యాహక్కు చట్టాన్ని అనుసరించి ఉపాధ్యాయ వృత్తిలో ప్రవేశించే ప్రతివారు టెట్ అర్హత సాధించాలని నిబంధనను 2010లో విధించింది. ఈ నిబంధనను కేవలం ఉపాధ్యాయ వృత్తిలోకి ప్రవేశించేవారికే గాక ఇన్ సర్వీసు టీచర్లకు కూడా వర్తింపజేయడంతో సర్వీస్ టీచర్లకు తిప్పలు తప్పడం లేదు. అయితే అప్పటి మన రాష్ట్ర ప్రభుత్వం 2015లో ఉత్తర్వుల సంఖ్య.36 ను విడుదల చేస్తూ 2010 కంటే ముందు నియామకం పొందిన టీచర్లకు టెట్ మినహాయింపు ఇస్తున్నట్టు ఆ ఉత్తర్వులలో పేర్కొన్నది. 2015 నుంచి 2023 వరకు విడుదలైన ప్రతి టెట్ నోటిఫికేషన్లో 2010 కంటే ముందు నియామకం పొందిన టీచర్లకు టెట్ మినహాయింపు విషయాన్ని ప్రస్తావిస్తూ వచ్చారు. దానితో సీనియర్ టీచర్లు ఎవరు కూడా టెట్ గురించి ఆలోచించలేదు. ఇటీవల హైకోర్టు టెట్ అర్హతను తప్పనిసరి చేస్తూ ఇచ్చిన తీర్పును అనుసరించి ప్రభుత్వ విద్యాశాఖ 2024లో విడుదల చేసిన టెట్ నోటిఫికేషన్లో మినహాయింపు విషయాన్ని తొలగించింది. అయితే 2010కి ముందు నియామకమైన టీచర్లకు ప్రమోషన్ల కొరకు టెట్ అవసరం లేదని అలహాబాద్ హైకోర్టు తీర్పు ఇవ్వడం కోసంమెరుపు. ఆ తీర్పు నేపథ్యంలో మన రాష్ట్ర ప్రభుత్వం ఎన్.సి.టి.ఈ నుండి అనుమతి తీసుకుని ఇన్ సర్వీస్ టీచర్లలో 2010 కంటే ముందు నియామకం పొందినవారికి టెట్ నుండి మినహాయింపు ఇచ్చి వెంటనే పదోన్నతులు బదిలీలు చేపట్టాలి. ఎస్జీటీ, ఎల్.ఎఫ్.ఎల్ హెచ్ఎం రెండు కూడా ఒకే లెవెల్ పోస్టులు కాబట్టి ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం ప్రమోషన్ కు టెట్ అవసరం ఉండదని, అలాగే భాషా పండితులుగా నియామకం పొందిన టీచర్లు పనిచేస్తున్న లెవెల్ హై స్కూల్ స్థాయి కాబట్టి వారికి కూడా టెట్ అవసరం లేదని, స్కూల్ అసిస్టెంట్ లు పనిచేసేది కూడా హై స్కూల్ స్థాయే కాబట్టి వారికి టెట్ ఉత్తీర్ణత అవసరం లేదన్న వాదనలు వినిపిస్తున్నా నేటికీ ప్రభుత్వం నుంచి స్పష్టత రాకపోవడంతో టీచర్లు ఆందోళనకు గురవుతున్నారు. ఈ విషయమై ప్రభుత్వం ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి. 2010 కంటే ముందు నియామకం పొంది, సీనియారిటీ ఉండి పదవీ విరమణకు చేరువగా ఉన్న టీచర్ల పరిస్థితిని అర్థం చేసుకొని ప్రభుత్వం వారికి టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలి. ఆ దిశగా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి చొరవ తీసుకుని పదోన్నతులకు ఆటంకాలను తొలగిస్తారని ఉపాధ్యాయ లోకం ఆశగా ఎదురు చూస్తున్నది.

# మారిపోయిన వాతావరణం తడిసి ముద్దైన వరిధాన్యం




**హైదరాబాద్, మే :** వరిధాన్యం కొనుగోళ్లలో జాప్యం సాగుతుంది. ఇటీవల కురిసిన అకాల వర్షాలతో వరిధాన్యం తడిసి ముద్దైంది. అంతేకాకుండా తేమ శాతం కూడా పెరిగింది. అయినప్పటికీ ధాన్యం కొనుగోళ్లలో జాప్యం చేస్తున్నారు అధికారులు. దీంతో అన్నదాతలు రోడ్డెక్కుతున్నారు. తేమ శాతంతో సంబంధం లేకుండా.. వరిధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో అకాల వర్షాలు కురిశాయి. దీంతో ఐకెపి కేంద్రాల వద్ద వరిధాన్యం తడిసి ముద్దైంది. ఇప్పటికీ కొనుగోళ్లు మందకొడిగా సాగుతున్నాయి. అంతేకాకుండా తేమ శాతం పెరిగిపోయింది. దీంతో తేమ శాతం ఆధారంగానే ధాన్యాన్ని కొనుగోళ్లు చేస్తున్నారు. అయితే.. తడిసిన వరిధాన్యాన్ని కొనుగోలు చేయాలని కోనరావు పేట మండలం మల్కాపేట గ్రామంలో రైతులు ఆందోళన చేశారు. తడిసిన పరిధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. 20 రోజుల క్రితం ధాన్యాన్ని తీసుకొచ్చినా కొనుగోలు చేయడం లేదని రైతులు రోడ్కెక్కారు. అదే విధంగా పరిధాన్యం తడిసిపోవడంతో తేమ శాతాన్ని పరిగణలోకి తీసుకొని కొనుగోలు చేస్తున్నారు. ఇంకా 20 శాతం వరకు కొనుగోలు చేయలేదు. ఇప్పుడు నాతవరణం కూడా మారిపోయింది. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మరో పది రోజుల్లో నైరుతి రుతుపవనాలు రానున్నాయి. ఖరీఫ్ సీజన్ కూడా ఆరంభంకానుంది. వెంటనే.. పరిధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. కొన్ని చోట్ల వరిధాన్యం కొనుగోలు చేసినా.. సకాలంలో డబ్బులు రావడం లేదు. ఈ నాలుగైదు రోజుల్లో వరిధాన్యం పూర్తిగా కొనుగోలు చేయాలని కోరుతున్నారు. అధికారులు మాత్రం ఎలాంటి ఆందోళన చెందవద్దని రైతులకు సూచిస్తున్నారు. పూర్తి స్థాయిలో పరిధాన్యాన్ని కొనుగోలు చేస్తామని హామీ ఇస్తున్నారు. అయితే ప్రభుత్వ తీరుపై ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయి. సకాలంలో వరిధాన్యం కొనుగోలు చేయాలని కోరుతున్నారు. అకాల వర్షాల కారణంగా వరిధాన్యం తడిసిపోయిందని రైతులు చెబుతున్నారు. తేను శాతం పేరుతో సరిగా కొనుగోలు చేయడం లేదని అంటున్నారు. వెంటనే పరిధాన్యాన్ని కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. మార్కెట్ యార్డులో ధాన్యం కుప్పలపై కవర్లు కప్పి ఉంచినప్పటికీ భారీ వర్షం ధాటికి పలువురు రైతుల ధాన్యం కొట్టుకు పోవడంతో కాపాడుకునేందుకు రైతులు వర్షంలోనే అష్టకష్టాలు పడాల్సి వచ్చింది. వారసంతలో చిరువ్యాపారులు వాన ధాటికి తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కుభీరు మండలంలోని సిర్పెల్లి తండా, గొడిసెర్ఫ్, తదితర గ్రామాల్లో ఉరుములు, మెరుపులు, గాలులతో కూడిన వర్షం కురిసింది. కోసి ఆరబెట్టిన మొక్కజొన్న, నువ్వు పంటలు తడిసి ముద్దయ్యాయి. సిర్పెల్లి తండాలో విద్యుత్తు ట్రాన్స్ఫర్మర్ గద్దె పై నుంచి పడిపోయింది పలుచోట్ల స్తంభాలు వంగిపోయి విద్యుత్తు సరఫ రాకు అంతరాయం ఏర్పడింది.

# 18న కేబినెట్ భేటీ



**హైదరాబాద్, మే :** జూన్ 2వ తేదీ నాటికి తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేండ్లు పూర్తవుతున్న నేపథ్యంలో పునర్విభజనకు సంబంధించి రెండు రాష్ట్రాల మధ్య అపరిష్కృతంగా ఉన్న అంశాలపై ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారు. రాష్ట్ర విభజన అనంతరం ఉద్యోగుల కేటాయింపు మొదలుకొని ఆస్తులు, అప్పుల పంపిణీకి సంబంధించిన పెండింగ్ అంశాలపై నివేదిక తయారు చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. షెడ్యూలు 9, షెడ్యూలు 10 లో ఉన్న సంస్థలు, కార్పొరేషన్లకు సంబంధించిన పంపిణీ ఇంకా పూర్తి కాలేదు. పలు అంశాలపై రెండు రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయం కుదరలేదు. విద్యుత్తు సంస్థల బకాయిలు ఇంకా తేలలేదు. ఈ నేపథ్యంలో ఇప్పటివరకు చేసిన ప్రయత్నాలను ముఖ్యమంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు. తదుపరి చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చించారు. రెండు రాష్ట్రాలు సామరస్యంగా పరిష్కరించుకునేందుకు వీలున్న ఉద్యోగుల బదిలీల వంటి అంశాలు పూర్తి చేయాలని ఆదేశించారు. రెండు రాష్ట్రాల మధ్య సయోధ్య కుదిరిన వాటిని పరిష్కరించుకోవాలని, పీటముడి పడిన అంశాలపై తెలంగాణ ప్రయోజనాలను కాపాడేలా తదుపరి కార్యాచరణ చేపట్టాలని ముఖ్యమంత్రి అధికారులను అప్రమత్తం చేశారు. పదేండ్లు పూర్తి కానుండటంతో పునర్విభజన చట్టం ప్రకారం ఉమ్మడి రాజధానిగా ఉన్న హైదరాబాద్ కేవలం తెలంగాణ రాష్ట్ర రాజధానిగా మారనుంది. ఈ పదేండ్ల కాలానికి ఏపీకి కేటాయించిన లేక్ వ్యూ గెస్ట్ హౌజ్ వంటి భవనాలను జూన్ 2 తర్వాత రాష్ట్ర అధీనంలోకి తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. పునర్విభజన చట్ట ప్రకారం పెండింగ్ లో ఉన్న అంశాలు, ఇప్పటి వరకు రెండు రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయంతో పంపిణీ చేసుకున్న వివరాలపై సమగ్రమైన నివేదికను తయారు చేయాలని ఆదేశించారు. ఈనెల 18న కేబినెట్ భేటీఈ నెల 18వ తేదీన శనివారం రాష్ట్ర కేబినేట్ సమావేశం ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. అందులో రాష్ట్ర పునర్విభజన చట్టంలో పెండింగ్లో ఉన్న అంశాలు, ఏపీతో పీటముడిగా ఉన్న అంశాలను చర్చించనున్నారు. వీటితో పాటు రైతుల రుణమాఫీ, ధాన్యం కొనుగోళ్లు, వచ్చే ఖరీఫ్ పంటల ప్రణాళికపై చర్చించనున్నారు. రాష్ట్రంలో లోక్ సభ ఎన్నికల ప్రక్రియ ముగియటంతో ముఖ్యమంత్రి ప్రజా పాలనపై దృష్టి కేంద్రీకరించారు.

# ట్రాఫిక్ పోలీసు దాడి? రైతుకు గాయాలు



**వేములవాడ:** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ పరిధిలోని మల్లారం రోడ్ లో ట్రాఫిక్ పోలీసుల తనిఖీలలో విషాదం జరిగింది. పట్టణంలోని అయ్యోరుపల్లి కి చెందిన రాజు అనే రైతు మామిడి పల్లి వెళ్లి తిరిగి వేములవాడ కి వస్తుండగా మధ్యలో ట్రాఫిక్ పోలీసులు ఆపారు. ఒక కానిస్టేబుల్ వెళ్ళమనడంతో వెళ్తుండగా మరొక కానిస్టేబుల్ కర్ర విసిరి వేయడంతో రాజుకి గాయాలు. అయ్యాయి. రాజును ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.

# అదుపు తప్పిన డిజిల్ ట్యాంకర్

### - ఒకరు మృతి..ఐదుగురికి గాయాలు




**కరీంనగర్:** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం తాడికల్ వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. వంకాయగూడెం వద్ద ఓ వ్యక్తిని ఢీకొని మిని డీజిల్ ట్యాంకర్ అదే స్పీడ్ లో తాడికల్ వద్ద బస్సు కోసం వేచి ఉన్న మరో ఐదుగురు వ్యక్తుల పై బోల్తా పడింది. ఘటనలో ఒకరు మృతి చెందగా మరో ఐదుగురికి గాయాలు అయ్యాయి. వారిని కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

గరుడ వార్త



## పులివర్తి నానిపై దాడికి పాల్పడిన వారిని పోలీసులు వెంటనే అరెస్ట్ చేయాలి - పులివర్తి సుధా రెడ్డి




**చంద్రగిరి:** చంద్రగిరి నియోజకవర్గ తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నానిపై వైకాపా నేతలు చేసిన దాడిని ఖండిస్తూ దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చెయ్యాలని డిమాండ్ చేస్తు తిరుపతి రూరల్ తిరుచానూరు రోడ్డుపై బైఠాయించి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి మరియు కూటమి శ్రేణులు ధర్నాకు దిగారు. అరెస్ట్ చెయ్యలేదంటే నియోజకవర్గ వ్యాప్తంగా ఆందోళన చేపడతామని ఆమె తెలిపారు. దాడి జరిగిన గంటలో నిందితులను అదుపులోకి తీసుకుంటామని పోలీసు యంత్రంగా తెలిపి ఇప్పటివరకు మౌనం వహిస్తున్నారని పోలీసులపై సుధా రెడ్డి మండిపడ్డారు.

## గ్రామంలో చీలిక తెచ్చిన బొడ్రాయి ప్రతిష్ఠ



**భద్రాద్రి కొత్తగూడెం:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలం వడ్డెర పురం గ్రామంలో బొడ్రాయి ప్రతిష్టించేందుకు చందా ఇవ్వలేదని 20 కుటుంబాలను బహిష్కరించిన ఘటన వెలుగులోకి వచ్చింది బొడ్రాయి ప్రతిష్టించేందుకు కుటుంబానికి 3000 చెల్లించాలని గ్రామ పెద్దలు నిర్ణయం తీసుకోవడంతో అదే ఊరిలో అదే కులానికి చెందిన 20 కుటుంబాలు 3000 ఇవ్వలేము అన్నందుకు ఊరిలో ఎవరు మాట్లాడాకపోగా నిత్యవసర సరుకులు అమ్మిన వారికి కూడా 5000 జరిమానా విధిస్తామంటూ గ్రామ పెద్దలు చెప్పడంతో ఏం చేయాలో పాలు పోగొట్టడం లేదని బాదితులు తెలిపారు.. ఈ రోజుల్లో కూడా ఈ విధంగా గ్రామ బహిష్కరణ చేయడం చర్చనీయాంశంగా మారింది...

## పెంపుడు కుక్క వివాదం..కుటుంబ సభ్యులకు తీవ్ర గాయాలు





**హైదరాబాద్:** పెంపుడు కుక్క విషయంలో తలెత్తిన వివాదంతో రెండు కుటుంబాలు పరస్పరం దాడులు చేసుకున్నాయి. ఈ దాడిలో ఓ కుటుంబానికి చెందిన వారు తీవ్రంగా గాయపడి ఆస్పత్రి పాలయ్యారు. కుక్కకు కూడా బలంగా దెబ్బలు తగిలాయి. ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటన మధురానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రహ్మత్నగర్లో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. రహ్మత్నగర్ నివాసి మధు కుటుంబం హస్కీ జాతికి చెందిన కుక్కను పెంచుకుంటున్నారు. ఈనెల 8న పోస్టల్ బ్యాలెట్ ఓటు వేసేందుకు మధు కుటుంబ సభ్యులు ఇంటి నుంచి బయలుదేరారు. ఆ సమయంలో పెంపుడు కుక్క కూడా వీరితో పాటు బయటకు వచ్చి.. నిర్మాణంలో ఉన్న ఎదురింటి ధనుంజయ్ ఇంటి ఆవరణలోకి వెళ్లింది. కుక్కను తమపై ఉసిగొల్పారంటూ ధనుంజయ్ కుటుంబ సభ్యులుగొడవకు దిగారు. ఈ గొడవపై రెండు కుటుంబాలు చేసిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదుచేశారు. ఈ ఘటనతో కోపం పెంచుకున్న ధనుంజయ్ ప్రతికారంతో రగిలిపోయాడు. దాడి చేసేందుకు అవకాశం కోసం వేచి చూశాడు. ఇదిలా ఉండగా.. మంగళవారం సాయంత్రం మధు సోదరుడైన శ్రీనాథ్ కుక్కను తీసుకుని వాకింగ్కు బయలుదేరాడు. ఇది చూసిన ధనుంజయ్ మరో నలుగురితో కలిసి వచ్చి ఇంటి గేటు వద్ద ఉన్న కుక్కను ఇనుప రాడ్లతో విచక్షణారహితంగా కొట్టారు. ప్రాణంలా చూసుకునే కుక్కను ధనుంజయ్ కొడుతుంటే.. శ్రీనాథ్, అతడి కుటుంబ సభ్యులు కుక్కను కాపాడే ప్రయత్నంలో అడ్డుకున్నారు. దీంతో మరింత రెచ్చిపోయిన ధనుంజయ్ తో సహా ఐదుగురు వ్యక్తులు మూకుమ్మడిగా మధు కుటుంబీకులపై ఇనుప రాడ్లతో దాడి చేశారు. ఈ దాడిలో మధు సోదరుడు శ్రీనాథ్ తో పాటు అతడి తల్లి రాజేశ్వరి, అతడి మరదలు స్వప్నను కూడా ఇనుప రాడ్లతో కొట్టి తీవ్రంగా గాయపర్చారు. దెబ్బలతో కుక్కతో పాటు కుటుంబ సభ్యుల పరిస్థితి కూడా విషమంగా ఉండటంతో చికిత్స నిమిత్తం దవాఖానకు తరలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. దాడికి పాల్పడిన ఐదుగురు నిందితులను అరెస్టు చేశారు.

# సైద్ధాంతిక పోరుగా సార్వత్రిక సమరం..




ప్రధానమంత్రి నరేంద్రమోదీ మూడోసారి అధికారంలోకి వస్తారా లేదా అన్న ప్రశ్నతో నిమిత్తం లేకుండా ఈ ఎన్నికలతో భారత రాజకీయాలు ఒక నిర్ణాయక ఘట్టంలో ప్రవేశించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ ఎన్నికలలో భారతదేశ ప్రజలు ఏమి కోరుకుంటున్నారు అన్న ప్రశ్నకు త్వరలో సమాధానం లభించనుంది. 1952 నుంచి వరుసగా మూడుసార్లు జరిగిన ఎన్నికలు వేరు. అప్పుడు కాంగ్రెస్‌కు పెద్ద పోటీ లేదు. కాని 2014, 2019, 2024 ఎన్నికలు వేరు. దేశ రాజకీయ, సామాజిక, ఆర్థిక విధానాలు ఏ దిశన ఉండాలో ప్రజలు కోరుకుంటున్నారో సూచించే ఎన్నికలు ఇవి. గతంలో ఎన్నడూ లేనంతగా దేశంలో రెండు వాదాలు ఈ ఎన్నికల్లో హోరా హోరీ పోరాడుతున్నాయి. తెలిసో, తెలియకో, ఆలోచించో, అన్యమనస్కంగానో ప్రజలు రెండు శిబిరాల్లో ఏదో ఒక శిబిరంలో చేరారు. రెండు దశాబ్దాల క్రితం నిలదొక్కుకునేందుకు నానా అగచాట్లు పడిన ఒక పార్టీ ఇవాళ దేశంలోనే ప్రబల శక్తిగా మారింది. ఆ శక్తిని ఢీకొనేందుకు ఇప్పుడు ఇతర వర్గాలన్నీ తమ అంతర్వైరుధ్యాలన్నీ మరిచి ఏకం కావల్సిన చారిత్రక ఆవశ్యకతను గ్రహించాయి. వారితో పాటు మేధావులు, ప్రజాస్వామిక వాదులు, సమాజం ఫలానా విధంగా ఉండాలని కోరుకుంటున్న బుద్ధిజీవులు కూడా విడిపోయారు. అందువల్ల స్పష్టంగా ఆలోచనల మధ్య సమరం జరుగుతున్న ఎన్నికలు ఇవి. నాలుగోదశ ఎన్నికలు జరిగి దేశంలో 379 స్థానాలకు ఎన్నికలు పూర్తయిన తర్వాత కూడా ప్రధానమంత్రి నరేంద్రమోదీ అంతే సమధికోత్సాహంతో ఎన్డీఏకు 400 సీట్లు రావడం ఖాయం అని ఆత్మస్థైర్యంతో ప్రకటించారు. కాంగ్రెస్‌కు 50 సీట్లు కూడా రావని ప్రతిపక్ష హోదా కూడా లభించదని ఆయన స్పష్టం చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ మరోసారి ప్రధాని అవుతారని, మూడో టర్మ్ మొత్తం ఆయనే పాలిస్తారని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ప్రకటించారు. సూర్జిత్ భల్లా వంటి ఆర్థికవేత్తలు కూడా బీజేపీ 350 సీట్లు గెలుస్తోందని చెబుతుంటే, మోదీ ఉధృతి పెరుగుతుందే కాని తగ్గడం లేదని బీజేపీ అనుకూల మేధావులు వాదిస్తున్నారు. 2014లో కాంగ్రెస్ వ్యతిరేక పవనాలు వీస్తే, 2019లో పుల్వామా, బాలాకోట్ ఘటనలు ఫలితాలను ప్రభావితం చేశాయి. ఈ సారి ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఒక వ్యక్తిగా దేశంలోని మొత్తం ప్రతిపక్ష పార్టీలనన్నిటినీ ఢీకొనేందుకు సిద్ధపడ్డారు. మోదీ వర్సెస్ ఇతరులు అన్నట్లుగా ప్రచార సరళిని తీర్చిదిద్దారు. ప్రతి నియోజకవర్గంలోనూ మోదీయే పోటీ చేస్తున్నారు అన్న భావన ముఖ్యంగా ఉత్తరాదిన కల్పించారు. నిజంగా ఇది ప్రతిపక్షాలకు మాత్రమే కాదు, ఒక భావజాలాన్ని వ్యతిరేకిస్తున్న, ముఖ్యంగా మోదీని ద్వేషిస్తున్న వారందరికీ సవాల్. మరో వైపు ప్రతిపక్షాలు కూడా ఈ ఎన్నికలు నిర్ణాయకంగా మారనున్నాయని అంగీకరిస్తున్నాయి. ప్రతి దశలోనూ పోలింగ్ పూర్తయిన కొద్దీ ప్రతిపక్షాల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతోంది. బీజేపీ గ్రాఫ్ పడిపోతుందని, మోదీ చేస్తున్న ప్రసంగాలు, వ్యాఖ్యలే ఆయనలో భయాందోళనలను ప్రతిఫలిస్తున్నాయని వారు విశ్వసిస్తున్నారు. మోదీ కీ గ్యారంటీ అన్న నినాదాన్ని కూడా పక్కన పెట్టి ప్రతిపక్షాలపై దాడులు ప్రారంభించారని, కాంగ్రెస్ మేనిఫెస్టోను సైతం వక్రీకరిస్తున్నారని వారు ఎత్తిచూపుతున్నారు. కార్పొరేట్ ఎజెండాకు అనుకూలంగా మోదీ పనిచేస్తుంటే తాము సామాజిక న్యాయ ఎజెండాతో ముందుకు వెళుతున్నామని చెప్పుకుంటున్నారు. ఈ రకంగా కూడా రెండు విధానాల మధ్య ఘర్షణ జరుగుతోందని ప్రతిపక్షాలు కూడా స్పష్టీకరిస్తున్నాయి. అయితే ఎన్నికల సమయంలో నేతలు ఏ రకంగా ప్రచారం చేసినా, ఎన్ని వ్యాఖ్యలు చేసినా కేవలం వాటి ద్వారానే ప్రజలు ప్రభావితం అవుతారని, ముందుగా తాము ఏర్పర్చుకున్న నిశ్చితాభిప్రాయానికి భిన్నంగా ఆలోచిస్తారని భావించడం అమాయకత్వమే. కొంత అనిశ్చిత పరిస్థితుల్లో ఉన్న ఓటర్లు మాత్రమే ఎన్నికల సమయంలో జరిగే ప్రచారాలకు, పరిణామాలకు ప్రభావితమవుతారు. 1991లో రాజీవ్ గాంధీ హత్య జరిగినప్పుడు తొలి దశ ఫలితాలకు, మలిదశ ఫలితాలకూ మధ్య వ్యత్యాసం స్పష్టంగా కనపడింది. ఇప్పుడా పరిస్థితులేమీ లేవు. నిజానికి దేశంలో చాలా చోట్ల ప్రజలు తాము ఎవరికి ఓటు వేయాలో ఎన్నికలకు చాలా ముందే నిర్ణయించుకున్నారు. ఆంధ్రప్రదేశ్ లాంటి చోట్ల ఇలాంటి పరిస్థితులు చాలా స్పష్టంగా కనిపిస్తున్నాయి. దేశంలో మూడు వాదనలు ఇప్పుడు ఎదురవుతున్నాయి. మోదీపై జనాదరణ ఏ మాత్రం తగ్గలేదని ఆయన మళ్లీ భారీ మెజారిటీతో అధికారంలోకి వస్తారని ఒక వర్గం చెబుతోంది. ఉత్తరప్రదేశ్ లాంటి చోట్ల బీజేపీకి సీట్లు పెరుగుతాయే కాని తగ్గే అవకాశాలులేవని వారు వాదిస్తున్నారు. మోదీకి కనీసం 70 నుంచి వంద సీట్లు తగ్గుతాయని, ఆయన మళ్లీ ప్రధానమంత్రి కావడం కష్టమని ఇంకో వర్గం చెబుతోంది. 2004లో వాజపేయికి తిరుగులేదని అందరూ భావించారని, భారతదేశం వెలిగిపోతుందన్న ప్రచారాన్ని ఆర్భాటంగా జరిపారని, అయినప్పటికీ ప్రజలు బీజేపీని తిరస్కరించి యూపీఏను అధికారంలోకి తీసుకువచ్చారని వారు గుర్తు చేస్తున్నారు. అందువల్ల ఈ ఎన్నికలను 2004లో జరిగిన ఎన్నికలతో పోల్చవచ్చని వారు వాదిస్తున్నారు. ఇక మూడోవర్గం మోదీ, బీజేపీ చెప్పుకుంటున్నట్లు ఎన్డీఏకు 400 సీట్లు రాకపోయినా అధికారంలోకి రావడం ఖాయమని వాదిస్తోంది. 2019కీ, ఇప్పటికీ పరిస్థితుల్లో తేడా లేదని, కాకపోతే కొన్ని రాష్ట్రాల్లో సీట్లు తగ్గినా ఎన్డీఏ ప్రభుత్వంలోకి రావడం ఖాయమని వారు వాదిస్తున్నారు. ఏదో గొప్ప పరిణామం జరిగి బీజేపీ 200 సీట్ల కంటే తక్కువకు పడిపోతుందన్న విషయం వారు ఏ మాత్రం అంగీకరించడం లేదు. అయితే బీజేపీ ఈ దేశంలో మెజారిటీ వాద పార్టీగా అవతరిస్తుందని మోదీ సమర్థకులు, వ్యతిరేకులు ఇరువురూ అంగీకరిస్తున్నారు. 2014లో కాంగ్రెస్, మిత్రపక్షాలు ఎదుర్కొంటున్న వ్యతిరేక పవనాలు బీజేపీ ఇప్పుడు ఎదుర్కోవడంలేదని వారే చెబుతున్నారు. ఉచిత రేషన్, కశ్మీర్‌లో 370 రద్దు, రామమందిర నిర్మాణం, విదేశాల్లో దేశ ఆత్మగౌరవాన్ని కాపాడడం వంటి నాలుగు అంశాలే ప్రజలు తమకు చెబుతున్నారని, బీజేపీ పట్ల వారి ఆదరణకు ఇదే కారణమని యోగేంద్ర యాదవ్, సుధీంద్ర కులకర్ణి వంటి రాజకీయ విశ్లేషకులు కూడా అంగీకరిస్తున్నారు. అయితే ధరల పెరుగుదల, నిరుద్యోగం, రైతుల సమస్యలు, దైనందిన జీవన సమస్యల విషయంలో మోదీ హయాంలో ఏమీ మార్పులేదని గ్రహించినందువల్ల బీజేపీకి సీట్లు తగ్గే అవకాశాలున్నాయని వారు వాదిస్తున్నారు. 2019లో మోదీకి ఓటు వేసిన వారిలో అనేకమంది ఇప్పుడు పునరాలోచనలో పడ్డారని వారి అభిప్రాయం. కర్ణాటకలో 10 సీట్లు, మహారాష్ట్రలో 20 సీట్లు, రాజస్థాన్, గుజరాత్‌లలో 10 సీట్లు, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, జార?ండ్‌లలో 10 సీట్లు, హర్యానా, ఢిల్లీ, పంజాబ్, హిమాచల్ లలో 10 సీట్లు, ఉత్తరప్రదేశ్, బిహార్‌లలో 30 సీట్లు, పశ్చిమ బెంగాల్, అస్సాం, ఇతర ఈశాన్య రాష్ట్రాలు, కేంద్ర ప్రాంత పాలిత రాష్ట్రాల్లో 10 సీట్లు కనీసం తగ్గిపోతాయని యోగేంద్ర యాదవ్ ఇటీవల ఒక టీవీ ఇంటర్వ్యూలో చెప్పారు.

# తెలంగాణలో తగ్గని పొలిటికల్ ఫీవర్ మరో ఎన్నికపై పార్టీలు ఫోకస్



తెలంగాణలో లోక్ సభ ఎన్నికలు ముగిసినా మరో ఎన్నికకు ప్రధాన పార్టీలన్నీ సిద్ధమవుతున్నాయి. అదే ఈ నెల చివరన జరిగే ఎమ్మెల్సీ ఉప ఎన్నిక. వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి జరిగే ఉప ఎన్నికకు పార్టీలు రెడీ అవుతున్నాయి. మూడు జిల్లాల నేతలతో మూడు పార్టీలు ముమ్మర కసరత్తు ప్రారంభించి.. పట్టభద్రుల స్థానంపై పట్టుకోసం ప్రయత్నిస్తున్నాయి. రాష్ట్రంలో లోక్ సభ ఎన్నికల సమరం సమాప్తమైన ఎన్నికల మోడ్ మాత్రం పోలేదు. వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక హడావుడి మొదలైంది. పల్లా రాజేశ్వరరెడ్డి ఎమ్మెల్యేగా గెలిచి ఎమ్మెల్సీ రాజీనామా చేయడంతో ఉప ఎన్నిక వచ్చింది. కాంగ్రెస్ పార్టీ నుంచి చింతపండు నవీన్ మల్లన్న, బిఆర్ఎస్ నుంచి ఏనుగుల రాకేశ్ రెడ్డి, బిజెపి తరపున ప్రేమేందర్ రెడ్డి బరిలో ఉన్నారు. సిట్టింగ్ స్థానాన్ని ఎలాగైనా నిలబెట్టుకోవాలని బిఆర్ఎస్ ప్రయత్నాలు గట్టిగా చేస్తోంది. ఈ నెల 27 న ఎమ్మెల్సీ బై పోల్ జరగనుండటంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రధాన పార్టీలు పని ప్రారంభించాయి. బిఆర్ఎస్‌కు సిట్టింగ్ సీట్ కావడంతో ఎలాగైన తిరిగి దక్కించుకోవాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రంగంలోకి దిగారు. ఖమ్మం వరంగల్ నల్గొండ్ జిల్లా నేతలతో సమావేశమై వ్యూహ రచన చేశారు. ప్రచార, సమన్వయ బాధ్యతలు కీలక నేతలకు అప్పగించి పట్టభద్రులను ప్రసన్నం చేసుకునేందుకు ప్లాన్ వేశారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల ప్రభావం పడకుండా.. లోక్ సభ ఎన్నికల ప్రచార జోష్ తో ఎమ్మెల్సీ ప్రచార వ్యూహాలను కేటీఆర్ ఖరారు చేసినట్లు తెలుస్తోంది. మిగిలిన 12 రోజుల్లో అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా పట్టభద్రులతో సమావేశాల నిర్వహకు స్కెచ్ వేశారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ అదే ఊపుతో ఈ ఎమ్మెల్సీ స్థానం కైవసం చేసుకుంటామనే ధీమాతో ఉంది. ఉప ఎన్నికపై సీఎం రేవంత్ రెడ్డి ఆయా జిల్లా నేతలతో రివ్యూ చేశారు. ఎమ్మెల్యేలు పెద్ద ఎత్తున ఎమ్మెల్సీ ఎన్నిక ప్రచారంలో పాల్గొని గెలిపించే బాధ్యతను వారికి అప్పగించారు. అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు కోసం కృషి చేయాలని దిశానిర్దేశం చేశారు. మూడు ఉమ్మడి జిల్లాల్లో మొత్తం 34 ఎమ్మెల్యే స్థానాలు ఉండగా అందులో 33 స్థానాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలున్నారు. ఈ నేపథ్యంలో క్షేత్ర స్థాయిలో కీలకంగా పనిచేసి ఎమ్మెల్సీ స్థానాన్ని కైవసం చేసుకోవాలని నేతలకు సీఎం రేవంత్ స్పష్టం చేశారు. ప్రచార వ్యూహాలను పక్కాగా అమలు చేసి విజయబావుటా ఎగురవేయాలని కాంగ్రెస్ స్కెచ్ వేసింది.

## యేటా ఫీజులు పెంచుతున్న ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ నియమనిబంధనలు గాలికి


**సిద్దిపేట క్రైం :** పిల్లలకు మంచి విద్య అందించి వారి భవిష్యత్ బాగుండాలని తపించే తల్లిదండ్రుల ఆశను కొన్ని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు సొమ్ముచేసుకుంటున్నాయి. యేటా ఫీజులు పెంచుతూ వారి నడ్డి విరుస్తున్నాయి. సిద్దిపేట జిల్లాలో మొత్తం 257 ప్రైవేట్ పాఠశాలు ఉన్నాయి. వీటిలో 10 వరకు కార్పొరేట్ పాఠశాలలు ఉన్నాయి. వీటిలో పాఠశాల ఫీజుతో పాటు బుక్స్, ల్యాబ్, లైబ్రరీ, స్పోర్ట్స్ ఫీజులంటూ విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అందినకాడికి దోచుకుంటున్నారు. జిల్లా కేంద్రంలోని ఓ కార్పొరేట్ పాఠశాలలో ఎల్‌కేజీ విద్యార్థికి ఏడాదికి అన్ని ఫీజులు కలిపి రూ. 80వేల వరకు వసూలు చేస్తున్నారు. ఓ కార్పొరేట్ పాఠశాల ఒకే పేరుతో నాలుగు బ్రాంచ్‌లను ఏర్పాటు చేసి రూ. లక్షల్లో ఫీజు వసూలు చేస్తున్నది. ఈ ఫీజులు గతేడాది కంటే ఈ ఏడాది మళ్లీ అధికమవ్వనున్నాయి. కొన్ని ప్రైవేట్ పాఠశాలల్లో ప్రైమరీ విద్యార్థులకు రూ. 20వేల నుంచి రూ. 50వేలు, హైస్కూల్ విద్యార్థులకు రూ. 40వేల నుంచి రూ. 70వేల వరకు వసూలు చేస్తున్నారు. జిల్లాలోని కొన్ని ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతున్నాయి. ఆర్టీఈ 2009 విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రతి ప్రైవేట్ పాఠశాలలో ఉన్న విద్యార్థుల సంఖ్యలో 25 శాతం మంది పేద విద్యార్థులకు ఉచితంగా విద్యను అందించా లి. ఈ నిబంధనను ఏ ఒక్క పాఠశాలలో కూడా అనుసరించడం లేదు. ఈ విషయంలో సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవడం లేదు. ప్రభుత్వ నియమ నిబంధనలకు వ్యతిరేకంగా ప్రైవేట్ పాఠశాలలు వ్యవహరిస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. రాష్ట్రంలో ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణకు 2017లో ప్రభుత్వం కమిటీ వేసింది. ఆ కమిటీ 2018లో ప్రైవేట్ పాఠశాలలో ఏటా 10శాతం ఫీజులు పెంచుకోవచ్చంటూ ప్రతిపాదనలు చేసి ప్రభుత్వానికి నివేదిక అందించింది. ప్రభుత్వం కమిటీ సిఫార్సులను అమలు చేయలేదు. తర్వాత 2020 ఏప్రిల్‌లో అధిక ఫీజులు నియంత్రించాలని ప్రభుత్వం జీవో జారీ చేసింది. కానీ ప్రభుత్వ ఉత్తర్వులు అమలు కావడం లేదు. విద్యాహక్కు చట్ట ప్రకారం ప్రైవేట్ పాఠశాలలో అడ్మిషన్ ఫీజు వసూలు చేయకూడదని నిబంధన ఉన్నది. కొన్ని ప్రైవేట్ పాఠశాలల్లో ప్రైమరీ విద్యార్థులకు రూ. 20వేల నుంచి రూ. 50వేలు, హైస్కూల్ విద్యార్థులకు రూ. 40వేల నుంచి రూ. 70వేల వరకు వసూలు చేస్తున్నారు.

# మోడీ మళ్లీ ప్రధానైతే దేశంలో ఎన్నికలే జరగవు:




యుపి: ప్రధాని మోడీని 'ఝూథోన్ కా సర్దార్' (అబద్ధాల రాజు) అని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అభివర్ణించారు. ఆయన మళ్లీ ప్రధాని అయితే దేశంలో ఇక ఎన్నికలు జరగవని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి వీరేంద్ర చౌదరికి మద్దతుగా ఇక్కడ జరిగిన ర్యాలీని ఉద్దేశించి ఖర్గే మాట్లాడారు. ప్రధాని మోడీ అనేక హామీలను నెరవేర్చలేదని ఆరోపించారు. సమాజ్‌వాదీ పార్టీ (ఎస్‌పి) జాతీయ ప్రధాన కార్యదర్శి శివపాల్ యాదవ్‌తో సహా పలువురు ఇండియా బ్లాక్ నాయకుల సమక్షంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మాట్లాడుతూ, "ప్రధాని అబద్ధాలు చెబుతున్నారు. మోడీ అబద్ధాలకోరు, దగాకోరు ('ఝూథోన్ కా సర్దార్')." "ఈ వ్యక్తి (మోడీ) మళ్లీ (ప్రధానిగా) వస్తే, ఎన్నికలు ఉండవు. దళితులు, గిరిజనులు, వెనుకబడిన తరగతులు లేదా మహిళా అభ్యర్థులు ఉండరు." అని స్పష్టం చేశారు. ఎన్నికలను సైద్ధాంతిక పోరుగా పేర్కొన్న ఖర్గే, "మేం మోడీ లేదా యోగి కావచ్చు ఏ వ్యక్తిపైనా పోరాడటం లేదు, ఇది వ్యక్తిగత పోరాటం కాదు" అని అన్నారు. 70 ఏళ్లలో మేం ఏం చేశామని అడుగుతున్నారు. మేం ఏమీ చేయకపోతే మీరు ప్రజాస్వామ్యానికి ప్రధాని కాలేరు. మేం (కాంగ్రెస్) రాజ్యాంగాన్ని రూపొందించి ప్రజాస్వామ్యాన్ని కాపాడినందున మీరు ప్రధాని అయ్యారు. "మీరు ఆ ప్రజాస్వామ్యాన్ని అంతం చేయాలని, రాజ్యాంగాన్ని విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నిస్తున్నారు. ఇది జరగదు. దేశంలోని దళితులు, గిరిజనులు, వెనుకబడిన తరగతులు, రైతులు , మేధావులు రాజ్యాంగాన్ని విచ్ఛిన్నం చేయనివ్వరు" అని ఆయన అన్నారు. మహారాజ్‌గంజ్ ఎంపీగా ఉన్న కేంద్ర ఆర్థిక మంత్రి పంకజ్ చౌదరిని ఉద్దేశించి ఖర్గే, "మీరు ప్రతినిధిగా ఎన్నికై ఏమైనా అభివృద్ధి చేశారా" అని ప్రశ్నించారు.

## ఖర్కీవ్‌ను కాపాడుకోవాలంటే మరిన్ని ఆయుధాలు కావాలి



**కీవ్ :** రష్యాతో పోరాడుతున్న ఉక్రెయిన్‌కు అమెరికా దాదాపు 61 బిలియన్ డాలర్ల సైనిక సాయం ఇటీవలే ప్రకటించింది. అయినా ఇంకా ఆయుధాలు కావాలంటోంది ఉక్రెయిన్.లేకపోతే రష్యాను ఓడించడం కష్టమంటోంది. ఈ మేరకు ఆ దేశ అధ్యక్షుడు జెలెన్‌స్కీ.. మంగళవారం ఉక్రెయిన్ పర్యటనకొచ్చిన అమెరికా విదేశాంగమంత్రి ఆంటోనీ బ్లింకెన్‌ను కోరారు. ఉక్రెయిన్‌లోనే రెండో అతి పెద్ద నగరమైన ఖర్కీవ్ నగరాన్ని కాపాడుకోవాలంటే రెండు పేట్రియాట్ గగనతల రక్షణ వ్యవస్థలను తక్షణమే అందించాలని పేర్కొన్నారు.ఖర్కీవ్‌లో రష్యా దూకుడుగా ఉంది. ఇప్పటికే 100 నుంచి 125 చదరపు కిలోమీటర్ల భూభాగాన్ని ఆక్రమించింది. ఏడు గ్రామాలు మాస్కో అధీనంలోకి వెళ్లిపోయాయి. ఖర్కీవ్ నగరాన్నీ హస్తగతం చేసుకోవాలని రష్యా ప్రణాళికలు రచిస్తోంది. అయితే తాము తాజా ప్యాకేజీలో భాగంగా పంపించే ఆయుధాలు ప్రభావం చూపిస్తాయని, యుద్ధగతిని మారుస్తాయని బ్లింకెన్ పేర్కొన్నారు. పోలండ్ నుంచి రైలులో కీవ్ చేరుకున్న బ్లింకెన్.. జెలెన్‌స్కీతో సమావేశమయ్యారు. ప్యాకేజీలో భాగంగా ఆయుధాలు త్వరలోనే ఉక్రెయిన్ చేరుకోనున్నాయని తెలిపారు.

## ప్రజల కష్టాలను ప్రధాని పట్టించుకోరు...



**అమేథీ :** "ప్రధాని మోడీ ప్రజల కష్టాలు పట్టించుకోరని, "సంబంధం లేని" విషయాలనే మాట్లాడుతున్నారని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా విమర్శించారు. అమేథీ నుంచి పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి కిషోరీ లాల్ శర్మకు మద్దతుగా మోహియా కేసరియాలో ఏర్పాటుచేసిన ఎన్నికల సభలో ఆమె ప్రసంగించారు. ప్రధాని ప్రజలను ప్రేమించడం లేదని, ఏ రైతు ఇంటికి వెళ్లలేదని ఆమె అన్నారు. "నిన్న అతను వారణాసిలో రోడ్ షో నిర్వహించారు. ఎత్తైన వాహనంపై, చుట్టూతా భద్రతా సిబ్బంది మధ్య నిలబడి చేతులు ఊపారు. మీ బాధ ఏమిటో అతనికి ఎలా తెలుస్తుంది? (అతను) కేవలం 'సేతులు' (వ్యాపారవేత్తలతో) మాత్రమే కనిపిస్తారు" ఆమె అన్నారు. అమేథీలో ప్రజలు ఓడించిన తన సోదరుడు రాహుల్ గాంధీ కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు 4,000 కిలోమీటర్లు నడిచి దేశప్రజల సమస్యలు విన్నారని ఆమె అన్నారు. ఎన్నికల సమయంలో గేదెలు, మంగళసూత్రాలు, గుళ్లు, మసీదుల గురించి మాట్లాడకూడదని మోడీకి చెప్పాలని ప్రియాంక గాంధీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రధాన మంత్రి, అమేథీ ఎంపీ (స్మృతి ఇరానీ) సహా బిజెపి నేతలు ప్రజల పట్ల జవాబుదారీతనం లేదని భావిస్తున్నారని చెప్పారు. మతం ప్రాతిపదికన ఓటు వేస్తారని భావిస్తున్నారని ఆమె అన్నారు. రైతుల కోసం మోడీ ఏం చేశారో చెప్పలేరని అన్నారు. అక్కడక్కడా మాట్లాడి ప్రజల దృష్టిని మరల్చుతున్నారని ఆమె అన్నారు. "ఎలక్టోరల్ బాండ్లతో అతిపెద్ద అవినీతి పథకాన్ని మోడీ తీసుకువచ్చారు. ఇందులో విరాళం ఇచ్చే వ్యక్తి పేరు రహస్యంగా ఉంటుంది" అని ప్రియాంక గాంధీ చెప్పారు.

## 16, 17 తేదీల్లో పుతిన్ చైనా పర్యటన



మాస్కో: రష్యా అధ్యక్షుడు వ్లదిమిర్ పుతిన్ ఈ వారం చైనాలో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో రష్యా, చైనా మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని పెంపొందించడంపై దృష్టి సారించనున్నారు. ఈ సందర్భంగా అనేక ఒప్పందాలు కుదుర్చుకునే అవకాశదుంది. రష్యా అధ్యక్షుడిగా అయిదవ సారి బాధ్యతలు చేపట్టిన తరువాత పుతిన్ జరుపుతున్న మొదటి విదేశీ పర్యటన ఇది. చైనా ఆహ్వానం మేరకు ఆ దేశంలో ఈ నెల 16, 17 తేదీల్లో రెండు రోజులపాటు పుతిన్ అధికారికంగా పర్యటించనున్నారని రష్యా అధ్యక్ష భవనం (క్రెమ్లిన్) మంగళవారం నాడొక ప్రకటనలో తలెఇపింది. ఇరు దేశాల అధినేతల మధ్య జరిగే శిఖరాగ్ర సమావేశంలో సమగ్ర భాగస్వామ్యం, వ్యూహాత్మక అంశాలపై ప్రధానంగా చర్చ ఉంటుందని క్రెమ్లిన్ తెలిపింది.రష్యా ప్రధాని లీ కియాంగ్‌తో కూడా పుతిన్ సమావేశమవుతారు. ఈశాన్య చైనాలోని హర్బిన్ నగరాన్ని కూడా ఆయన సందర్శిస్తారు. దీనిని 19వ శతాబ్దం చివరిలో రష్యన్ సెటిలర్ల కోసం స్థాపించారు.రష్యా, చైనా అనేక దశాబ్దాలుగా సన్నిహిత సంబంధాలను కలిగివున్నాయి. 2022 ఫిబ్రవరి ప్రారంభంలో " రెండు దేశాల మధ్య స్నేహానికి హద్దుల్లేవు. సహకారానికి 'నిషిద్ధ' ప్రాంతాలు లేవు" అని ఇరు దేశాలు ప్రకటించాయి. చైనా అధ్యక్షుడు సీ జిన్‌పింగ్ 2023లో రష్యాలో జరిపిన పర్యటన ఒక మైలురాయిగా నిలిచిపోయింది. ఆర్థిక సహకారానికి సంబంధించి పలు ఒప్పందాలపై ఇరు దేశాలు సంతకాలు చేశాయి. అదే సంవత్సరం అక్టోబరులో పుతిన్ బీజింగ్‌లోని బెల్ట్ అండ్ రోడ్ ఫోరమ్‌కి హాజరయ్యారు.


## కెటలానియా ప్రాంతీయ ఎన్నికల్లో సోషలిస్టుల ఘన విజయం



**బార్సిలోనా :** ఆదివారం జరిగిన కెటలానియా ప్రాంతీయ ఎన్నికల్లో స్పానిష్ సోషలిస్టు పార్టీ చారిత్రాత్మక విజయం సాధించింది. ఇదివరకెన్నడూ లేని రీతిలో స్పెయిన్ రాజకీయ సంక్షోభంలో కూరుకుపోయిన ఆరేళ్ల తర్వాత కెటలానియా ప్రాంతంలోని వేర్పాటువాద పార్టీలపై సోషలిస్టు పార్టీ విజయాన్ని నమోదు చేసింది. మాజీ ప్రాంతీయ అధ్యక్షుడు కార్లెస్ పుడ్జెమాంట్‌కి చెందిన టుగెదర్ పార్టీ నేతృత్వంలో స్వాతంత్ర్య అనుకూల నాలుగు పార్టీలు మొత్తంగా 61 సీట్లను గెలవాల్సి వుంది. చాంబర్‌లో మెజారిటీకి 68సీట్లు అవసరం. మాజీ ఆరోగ్య మంత్రి సాల్వడార్ ఇల్లా నేతృత్వంలోని సోషలిస్టులు కెటనల్ ఎన్నికల్లోనే ఉత్తమ ఫలితాలు సాధించారు. మొత్తంగా 42 సీట్లు గెలిచారు. 2021లో కేవలం 33సీట్లు మాత్రమే గెలిచారు. అప్పుడు వారు ఎక్కువ ఓట్లు గెలుచుకున్నా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేకపోయారు. కెటలాన్ ఎన్నికల్లో సోషలిస్టులు ఓట్లు, సీట్లు గెలుచుకోవడం ఇదే మొదటిసారి. ఈ విజయంతో కెటలానియాలో కొత్త అధ్యాయం ఆరంభమవుతుందని ఇల్లా ప్రకటించారు. కెటలానియా అధ్యక్షుడిగా ఇలా బాధ్యతలు చేపట్టాలంటే ఇతర పార్టీల మద్దతు కూడా సోషలిస్టులకు అవసరం. 2012 నుండి బార్సిలోనాలో వేర్పాటువాదులే ప్రాంతీయ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తూ వచ్చారు. అప్పటి నుండి వరుసగా నాలుగు ప్రాంతీయ ఎన్నికల్లోనూ వారే గెలుస్తూ వచ్చారు.

## ఐఎంఎఫ్ షరతులకు తలొగ్గిన షెహబాజ్ ప్రభుత్వం...

**ఇస్లామాబాద్ :** ఏ ఆర్థిక విధానాలైతే పాకిస్తాన్‌ను పీకల్లోతు సంక్షోభంలోకి నెట్టాయో అవే విధానాలను పట్టుకుని షెహబాజ్ నేతృత్వంలోని కొత్త ప్రభుత్వం వేలాడుతోంది. ఐఎంఎఫ్ నుంచి రుణం తీసుకున్నందుకు అది విధించిన షరతుల అమలులో బాగంగా ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణకు పూనుకుంది. వ్యూహాత్మకంగా కీలకమైన పిఎస్‌యులను మినహాయించి మిగతా అన్నిటినీ అమ్మకానికి పెడుతున్నట్లు ప్రధాని షెహబాజ్ ప్రకటించారు. తొలుత నష్టాలు వస్తున్న ప్రభుత్వ సంస్థలనే ప్రైవేటీకరించాలని ప్రభుత్వం భావించింది. కానీ, ఐఎంఎఫ్ ఒత్తిడికి తలొగ్గి పాక్ ఇంటర్నేషనల్ ఎయిర్‌లైన్స్‌తో సహా లాభాల్లో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మకానికి పెట్టాలని నిర్ణయించింది. మలి విడత రుణం కోసం ఐఎంఎఫ్‌తో చర్చలు ప్రారంభించిన మరునటి రోజు ఈ ప్రకటన వెలువడింది.వ్యాపారం చేయడం ప్రభుత్వ పని కాదని, వాణిజ్యం, పెట్టుబడులకు సంబంధించి సానుకూల వాతావరణాన్ని కల్పించే ఫెసిలిటేటర్ పాత్రకే పరిమితం కావాలన్నదే తన అభిమతమని



ఆయన అన్నారు. . ప్రైవేటీకరణ కమిషన్‌తో సహకరించాల్సిందిగా అన్ని మంత్రిత్వ శాఖలను ఆయన ఆదేశించారు. బిడ్డింగ్, ఇతర ముఖ్యమైన చర్యలతోసహా పాకిస్తాన్ ఇంటర్నేషనల్ ఎయిర్‌లైన్స్ (పిఐఎ) ప్రైవేటీకరణ క్రమాన్ని టెలివిజన్‌లో ప్రసారం చేయాల్సిందిగా ప్రధాని ఆదేశించారు. పిఐఎ ప్రైవేటీకరణ తుది దశలో వుందన్నారు.

## సత్యాన్వేషణలో రాహుల్ గాంధీ...!

కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకై ఎంతో శ్రమించినప్పటికి ఫలితాలు ఆ పార్టీకి అనుకూలంగా రాకపోవడంపై అధ్యయనం చేసిన రాహుల్ గాంధీకి బలమైన సైద్ధాంతిక భూమిక అవసరమన్న విషయం బోధపడింది.అందుకే అప్పటి నుండి అంబేద్కర్ ఇజం, మార్క్సిజం, బుద్ధిజంపై అవగాహన పెంచుకున్నారు. ఈ ఎన్నికల్లో రాహుల్ గాంధీ వాటిని ప్రజల్లో ఆచరణలో పెట్టడం ప్రారంభించాడు. అందులో భాగమే భారత్ జోడో యాత్ర.ఈ ఎన్నికల కోసం రాహుల్ గాంధీ.. ప్రగతిశీల, సామ్యవాద, సిద్ధాంతాల భూమికతో పార్టీని నిర్మాణం చేయాలన్న దృక్పథంతో ముందుకు వెళ్లారు. బీజేపీ హిందుత్వ సిద్ధాంతానికి దేశీయ కోణంలో విరుగుడు కనిపెట్టే పనిలో రాహుల్ గాంధీ రహస్య విప్లవ నిర్మాణానికై అన్వేషణ మొదలు పెట్టాడు. ఈ అన్వేషణ విజయాన్ని ముద్దాడే రోజు ఈ దేశం నూతన రాజకీయ అధ్యాయంలోకి అడుగుపెడుతుంది. ఒక సిద్ధాంతాన్ని నమ్ముకొని నిలబడటం ఆచరించడం, నిర్మాణం చేయడం అనేది మామూలు విషయం కాదు. భారత సమాజంలో భావజాల ధార అనేది ప్రజలని ప్రభావితం చేసే ప్రధానమైన అంశం. ఇప్పటి ఆధునిక కాలమే కాదు అనాది కాలం నుండి అనేక తర్కాల మధ్య ఘర్షణ, చర్చ అనేది చూస్తూనే ఉన్నాం. సనాతన, బౌద్ధ, జైన, శైవ, వైష్ణవ, గాణపత్య, శాక్తేయ, ఇలా శాకోపశాకలుగా అనేక భావజాల జీవదారాలు ఈ నేలను సుసంపన్నం చేస్తూనే ఉన్నాయి. ఇప్పుడు ఆధునిక నాగరిక సమాజంలో అనేక రాజకీయ పార్టీలు తన విచారధారను ప్రజల ముందు ఉంచుతున్నాయి. దేశ స్వాతంత్ర అనంతరం కాంగ్రెస్ పార్టీ ప్రధానంగా దేశభక్తి, ప్రగతిశీల లౌకిక వాదాన్ని తన సిద్ధాంతాలుగా ప్రజల ముందు పెట్టింది. అప్పటికే ప్రపంచవ్యాప్తంగా వామపక్ష వాదం బలంగా ఉండటం. అనేక దేశాలు కమ్యూనిజాన్ని ఆశ్రయించడం.. చైనా, రష్యా, యూరప్ అంత వామపక్ష భావజాలంలోకి వెళ్లడంతో సహజంగానే ఆ ప్రభావం భారత్ పైన పడింది. కానీ మనదేశంలో గాంధీ ఇజం బలమైన ప్రభావం చూపడంతో ఇక్కడ వామపక్ష ప్రభావం నిర్ణయాత్మక శక్తిగా ఎదగలేక పోయింది. నెహ్రూ, గాంధీ ఇజానికి తోడు నెహ్రూ ఆధునిక భావజాలం, ప్రగతిశీల సోషలిస్టు భావజాలం దేశ ప్రజలను ఆకట్టుకుంది. గాంధీ దేశీయ ఆలోచన పండిట్ నెహ్రూ అంతర్జాతీయ సోషలిస్టు భావజాలం కలగలిపి భారత పునర్నిర్మాణానికి దోహదపడింది. మార్టిన్ లూథర్ కింగ్, నెల్సన్ మండేలా లాంటి వారు గాంధీ మార్గాన్ని అనుసరించడంతో గాంధేయవాదం అంతర్జాతీయం అయ్యింది. అదే సమయంలో కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను నిరసిస్తూ మతపరమైన ఏకీకరణ కోసం సాంస్కృతిక పరమైన సంస్థగా ఏర్పడిన 'ఆర్ఎస్ఎస్' అనతికాలంలోనే దేశవ్యాప్తంగా విస్తరించింది. దీనికి అనుబంధంగా ఏబీవీపీ, వీహెచ్‌పీ, హిందువాహిని, విద్య, సేవ భారతి లాంటి సంస్థలు వివిధ విభాగాలపై పట్టు సాధించాయి. సంఘ్ మద్దతుదారుల కలయికతో ఆవిర్భవించిన జన సంఘ్ నుండి అనతి కాలంలోనే భారతీయ జనతాపార్టీగా ఆవిర్భవించడం రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ పూర్తిస్థాయి రాజకీయ విభాగంగా మారి దేశ శక్తి, హిందూత్వ ఎజెండాగా నూతన రాజకీయ సిద్ధాంతాన్ని భారత ప్రజల ముందు ఉంచారు. ఇలా బీజేపీ రాకతో రైట్ వింగ్, లెఫ్ట్ వింగ్‌ల మధ్య భావజాల ఘర్షణ మొదలైయ్యింది. అయితే ప్రస్తుతం దేశంలో మునుపు ఎన్నడూ లేని సైద్ధాంతిక ఘర్షణ భారత రాజకీయాల్లో నేడు ప్రధాన చర్చగా సాగుతున్నది. నిజానికి గత మూడు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి ఆస్కారం లేకుండా రాజకీయాలు చేయడంతో బీజేపీ బలమైన భావజాలాన్ని ప్రజల్లో ప్రచారం చేసుకుంది. బీజేపీ హిందుత్వ వాదాన్ని ఎదుర్కోవడంలో కాంగ్రెస్ కొంతమేర నిర్లక్ష్యం చేయడంతో బీజేపీది సైద్ధాంతికంగా పైచేయి సాధించి కాంగ్రెస్ వరుస ఓటములను చవిచూసింది. ప్రతి ఎన్నికల కోసం రాహుల్ గాంధీ ఎంతగా శ్రమించినప్పటికి ఫలితాలు మాత్రం ఓటమి అంచుకే చేరుకునివి. గత కొంత కాలంగా కాంగ్రెస్ పార్టీ పూర్తిగా సంక్షోభంలో జారుకోవడం సీనియర్ నేతలంతా దూరం కావడంతో ఆ పార్టీ చతికిలపడింది. అందుకే రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర చేపట్టారు. ఈ యాత్ర ద్వారా దేశంలోని ప్రగతిశీల, సామ్యవాద, సిద్ధాంతాల భూమికతో పార్టీని నిర్మాణం చేయాలన్న దృక్పథంతో ముందుకు వెళ్లారు. ఈ యాత్రలో రాహుల్ గాంధీ యోగేందర్ యాదవ్, ప్రశాంత్ భూషణ్, ప్రొ.హరగోపాల్, ప్రొ. కంచ ఐలయ్య, ప్రొ.కోదండరాం లాంటి మేధావులతో పాటు ప్రముఖ జర్నలిస్టులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో అవగాహన పెంచుకుంటూ ముందుకు సాగుతుండటంతో కాంగ్రెస్ మెరుగుపడుతున్న పరిస్థితి మొదలైనది. హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ లాంటి రాష్ట్రంలో పూర్వ వైభవాన్ని తెచ్చుకోగలిగింది. బీజేపీ హిందుత్వ సిద్ధాంతానికి విరుగుడు కనిపెట్టే పనిలో రాహుల్ గాంధీ రహస్య విప్లవ నిర్మాణానికై అన్వేషణ మొదలు పెట్టాడు. ఇది విజయాన్ని ముద్దాడే రోజు ఈ దేశం, నూతన రాజకీయం అధ్యాయంలోకి అడుగుపెడుతుంది. కాంగ్రెస్‌కి పూర్తిస్థాయి అధికారం కైవసం అవుతుంది. దేశ రాజకీయాల్లో భారి అవమానాలు మోసినా, మొక్కవోని దైర్యంతో ముందుకు సాగిన రాహుల్ గాంధీ గొప్ప తత్వవేత్తగా కనిపించే రోజులు సమీపంలో ఉన్నాయి. దేశ రాజకీయాలలో జరుగుతున్న సైద్ధాంతిక పోరులో ఎవరు విజయతీరాలకు చేరుతారో.. బిన్నత్వంలో ఏకత్వం ద్వారా యావత్ ప్రపంచానికి స్ఫూర్తిగా ఉన్న భారతదేశం భిన్న సిద్ధాంతాల ఘర్షణలో ఎవరిది పై చేయి అవుతుందో కాలానికి వదిలేద్దాం. బీజేపీ హిందుత్వ వాదాన్ని ఎదుర్కోవడంలో కాంగ్రెస్ కొంతమేర నిర్లక్ష్యం చేయడంతో బీజేపీది సైద్ధాంతికంగా పైచేయి సాధించి కాంగ్రెస్ వరుస ఓటములను చవిచూసింది. ప్రతి ఎన్నికల కోసం రాహుల్ గాంధీ ఎంతగా శ్రమించినప్పటికి ఫలితాలు మాత్రం ఓటమి అంచుకే చేరుకునివి.

# నెల రోజులపాటు అన్నం తినకపోతే.....?



బరువు తగ్గడానికి ప్రజలు చాలా కష్టపడతారు. ఆహార నియంత్రణ కూడా చాలా ముఖ్యం. బరువు తగ్గాలనుకునే వారు నెల రోజులు అన్నాన్ని వదిలేస్తే.. మరికొద్ది రోజుల్లో తేడా మీకే తెలుస్తుంది. బియ్యం వేగంగా కేలరీలను పెంచుతుంది.. జీవక్రియను నెమ్మదిస్తుంది. ఇది పొట్ట కొవ్వు, ఊబకాయాన్ని పెంచుతుంది. మీరు బరువు తగ్గాలనుకుంటే ఒక నెలపాటు అన్నం మానేయండి. మనం ఎక్కువ కార్బోహైడ్రేట్లను తీసుకున్నప్పుడు వాటిని జీర్ణం చేయడానికి మనకు ఎక్కువ చక్కెర అవసరం. అప్పుడు మన శరీరంలో చక్కెర స్థాయి పెరుగుతుంది. శరీరంలో షుగర్ లెవెల్ పెరిగితే మధుమేహం సమస్య తీవ్రమవుతుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులకు సమస్య పెరుగుతుంది. అలాగే థైరాయిడ్, పీసీఓడీ బాధితులకు కూడా ఇది మంచిది కాదు. ఏదైనా వ్యాధితో బాధపడేవారు శరీరంలో చక్కెర స్థాయిని నియంత్రించడానికి అన్నం తక్కువగా తినాలి. షుగర్ లెవల్స్ అదుపులో ఉంచుకోవాలి. అన్నం తినడం వల్ల బద్ధకం పెరుగుతుంది. తరచుగా నిద్ర వస్తుంది. దీనివల్ల పనిపై ఆసక్తి ఉండదు. కానీ, అన్నం తినడం మానేస్తే శరీరం మునుపటి కంటే చురుగ్గా మారుతుంది. సోమరితనం తగ్గుతుంది. కూర్చున్న, నిలబడినా నిద్ర మత్తు ఉండదు. మీరు ఇంతకు ముందెన్నడూ అనుభవించని అనేక మార్పులను మీరు గమనిస్తారు. శరీరం బరువు తగ్గినట్లు అనిపిస్తుంది. దీంతో మీ మెదడు మరింత చురుకుగా ఉండటం వల్ల మీరు వేగంగా పని చేస్తారు. బియ్యంలో లభించే కార్బోహైడ్రేట్లు మన శరీరానికి శక్తినివ్వడానికి అవసరం. దాన్ని పక్కన పెడితే మనల్ని బలహీనపరుస్తుంది. దీనివల్ల కండరాలు బలహీనపడతాయి. శరీరంలో పోషకాలు, ఖనిజాల లోపం సంభవించవచ్చు. శరీరంలోని కొవ్వును తగ్గించడమే లక్ష్యం కావాలి. కండరాలను బలహీనపరచవద్దు.

# రాత్రి మిగిలిన చపాతీ పడేస్తున్నారా....?



ముందు రోజు రాత్రి భోజనంలో మిగిలిపోయిన రోటీని మర్నాడు తింటే ఏమవుతుంది..? ఇలా మిగిలిపోయిన రోటీ, చపాతీలను ఆ మార్నడు తింటే ఏమవుతుందో తెలుసా..?

అయితే, చాలా మంది ఇలా మిగిలిపోయిన చపాతీలు తినేందుకు భయపడుతుంటారు. ఏదైనా అనారోగ్య సమస్య తలెత్తే ప్రమాదం ఉంటుందని ఆందోళన చెందుతుంటారు. కానీ, దీన్ని తినడం వల్ల మధుమేహం, బరువు పెరగడం వంటి అనేక సమస్యలు నయం అవుతాయని తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. మిగిలి పోయిన చాపాతీలు ఆ మర్నాడు తింటే కలిగే అద్భుతమైన ప్రయోజనాలను ఇక్కడ తెలుసుకుందాం.. ప్రతి ఒక్కరూ అప్పుడే పాన్ మీద నుంచి తీసిన వేడి వేడి రోటీని తినడానికి ఇష్టపడతారు. కానీ రాత్రి మిగిలిపోయిన పాత రోటీ విషయానికి వస్తే, చాలా మంది ఆకలిని చంపేసుకుంటుంటారు. కానీ, రాత్రి మిగిలిన చపాతీ మన రోగనిరోధక శక్తిని పెంచుతుందని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. అందుకని రాత్రి మిగిలిపోయిన రోటీని మళ్లీ నూనె పోసి వేడిచేయటం కాకుండా అలాగే తినాలని చెబుతున్నారు. మిగిలిపోయిన రోటీ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. జీర్ణ సమస్యల నుండి ఉపశమనాన్ని అందిస్తుంది. మీకు మలబద్ధకం సమస్య ఉంటే, ఇలా రాత్రి మిగిలిపోయిన చపాతీ తింటే మంచిది. ఉదయాన్నే దీన్ని తినడం వల్ల కడుపు ఉబ్బరం, ఎసిడిటీ వంటి సమస్యల నుంచి కూడా బయటపడవచ్చు. బరువు తగ్గడానికి కూడా ఉపయోగపడుతుంది. బరువును నియంత్రించడంలో ఇలా నద్ది రొట్టె తినడం ప్రయోజనకరంగా ఉంటుంది . తాజా రొట్టెతో పోలిస్తే సద్ది రొట్టెలో తక్కువ కేలరీలు ఉన్నాయి. త్వరగా బరువు తగ్గాలని ప్రయత్నిస్తున్న వారికి సహాయపడుతుంది. అంతేకాదు.. రక్తపోటును కూడా నియంత్రిస్తుంది. మధుమేహ రోగులకు ఉదయం పాలతో మంచి అల్పాహారంగా పనిచేస్తుంది.

# ఖాళీ కడుపుతో కొత్తిమీర నీళ్లు తాగితే..?



కొత్తిమీర నీరు ఎసిడిటీ, పిత్తాను తగ్గించడంలో చాలా మేలు చేస్తుంది. కొత్తిమీరలోని గుణాలు పొట్టకు మేలు చేస్తాయి. కొత్తిమీర నీరు తాగడం వల్ల కడుపులో యాసిడ్ స్థాయి తగ్గుతుంది. ఎసిడిటీ వల్ల వచ్చే మంట, నొప్పి తగ్గుతుంది. కొత్తిమీరలో యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి. ఇది అసిడిటీ వల్ల వచ్చే సమస్యలను తగ్గిస్తుంది. ఉదయాన్నే ఖాళీ కడుపుతో కొత్తిమీర నీరు తాగడం వల్ల కడుపు సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. కొత్తిమీర నీరు మలబద్ధకం సమస్య నుండి ఉపశమనం పొందడంలో సహాయపడుతుంది. కొత్తిమీరలో అధిక పీచు ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. కొత్తిమీర గింజలలో ఉండే థైమోల్ అనే పదార్థం మలబద్ధకం నుండి ఉపశమనం కలిగించే జీర్ణ రసాల స్రావాన్ని పెంచుతుంది. అలాగే, కొత్తిమీర నీటిని తీసుకోవడం వల్ల శరీరంలో నీటి శాతం పెరుగుతుంది. ఇది మలబద్ధకం నుండి ఉపశమనం పొందడంలో సహాయపడుతుంది. బరువు నియంత్రణ, బరువు తగ్గడంలో కొత్తిమీర నీరు ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. కొత్తిమీరలో ఉండే ఫైబర్ కడుపు నిండుగా ఉంచుతుంది. ఆకలి దప్పులను తగ్గిస్తుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. బరువు నియంత్రణలో సహాయపడుతుంది. కొత్తిమీరలో ఉన్న పాలీఫెనాల్ యాంటీ ఆక్సిడెంట్లు కొవ్వును కరిగించడంలో సహాయపడతాయి. థైరాయిడ్ సమస్యలకు సహజ నివారణగా పనిచేస్తుంది. కొత్తిమీర ఆకులు, కాండం యాంటీఆక్సిడెంట్ లక్షణాలను కలిగి ఉంటాయి. ఇవి సరైన థైరాయిడ్ పనితీరుకు సహాయపడతాయి.

# పిత్తాశయంలో రాళ్లు ఎందుకు ఏర్పడతాయో..!



ఆరోగ్యమే మహాభాగ్యం.. అందుకే ఆరోగ్యంపై దృష్టిపెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.. ప్రస్తుత కాలంలో ఎన్నో వ్యాధులు వెంటాడుతున్నాయి. కావున.. ఆరోగ్యానికి సంబంధించిన విషయాలను తెలుసుకోవడం చాలా ముఖ్యం.. మన శరీరంలో కొన్ని ప్రత్యేక అవయవాలు ఉన్నాయి.. వాటి పనితీరు ఏ మాత్రం మందగించినా లేదా వాటికి ఆటంకం ఏర్పడినా వ్యక్తి తట్టుకోవడం కష్టం.. అటువంటి అవయవాల్లో పిత్తాశయం ఒకటి.. జీర్ణవ్యవస్థలో పిత్తాశయం ఒక ముఖ్యమైన భాగం. ఇది పిత్త వాహిక ద్వారా కాలేయం.. చిన్న ప్రేగులకు అనుసంధానించబడి ఉంటుంది. కొవ్వును జీర్ణం చేసే ఒక ప్రత్యేక రకం ఎంజైమ్ కాలేయంలో ఉత్పత్తి అవుతుంది. దీనినే పిత్తం అంటారు. కాలేయం నుంచి ఇది పిత్త వాహిక ద్వారా గాల్ బ్లాడర్‌లో జమ అవుతుంది. ప్రస్తుతకాలంలో పిత్తాశయంలో రాళ్లు చాలా సాధారణ వ్యాధిగా మారాయి. చెడు ఆహారపు అలవాట్లు, జీవనశైలి కారణంగా ఇది జరుగుతుంది. సాదారణంగా స్టోన్ గురించి వినగానే ప్రజలు చాలా తరచుగా భయాందోళనలకు గురవుతారు. రాళ్లకు సకాలంలో చికిత్స చేస్తే, మీరు ఈ వ్యాధిని వదిలించుకోవచ్చు. కానీ పదే పదే నిర్లక్ష్యం చేస్తే అది తీవ్రమైన వ్యాధిగా రూపం దాల్చుతుంది. ఆహారంలో ఉన్న కొవ్వును జీర్ణం చేయడానికి, పిత్త వాహిక పిత్తాశయం ద్వారా చిన్న ప్రేగులోకి వెళుతుంది. కొన్నిసార్లు ఈ పిత్తాశయం (గాల్ బ్లాడర్) లో రాళ్లు క్రమంగా ఏర్పడటం ప్రారంభిస్తాయి. ఇది ఆరోగ్యానికి చాలా ప్రమాదకరమని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. పిత్తాశయంలో కాల్షియం, మినరల్స్ చేరడం వల్ల రాళ్లు ఏర్పడటం ప్రారంభమవుతుందని చాలా మందికి అపోహ ఉంది. కానీ చాలా పరిశోధనలు దీనిని పూర్తిగా కొట్టిపారేస్తున్నాయి. పరిశోధనల ప్రకారం.. గాల్ బ్లాడర్‌లో కొలెస్ట్రాల్ అధికంగా చేరడం వల్ల రాళ్ల సమస్య ఏర్పడుతుంది. 40 ఏళ్లు పైబడిన మహిళలు, ముఖ్యంగా అధిక బరువు ఉన్న వారిలో పిత్తాశయంలో రాళ్ల సమస్య ఎక్కువగా ఉంటుంది. దీర్ఘకాలిక అనారోగ్యం తర్వాత రాళ్ల సమస్య తరచుగా సంభవిస్తుంది. పిత్తాశయం నుంచి రాళ్ళు పిత్త వాహికలోకి ప్రవేశిస్తే.. అది కామెర్లు.. ప్యాంక్రియాస్‌లో వాపు వంటి తీవ్రమైన సమస్యలను కలిగిస్తుంది. ఈ వ్యాధికి ఎక్కువ కాలం చికిత్స చేయకపోతే క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధులకు కారణం కావచ్చు. అటువంటి అవయవాల్లో పిత్తాశయం ఒకటి.. జీర్ణవ్యవస్థలో పిత్తాశయం ఒక ముఖ్యమైన భాగం. ఇది పిత్త వాహిక ద్వారా కాలేయం.. చిన్న ప్రేగులకు అనుసంధానించబడి ఉంటుంది. కొవ్వును జీర్ణం చేసే ఒక ప్రత్యేక రకం ఎంజైమ్ కాలేయంలో ఉత్పత్తి అవుతుంది. దీనినే పిత్తం అంటారు. కాలేయం నుంచి ఇది పిత్త వాహిక ద్వారా గాల్ బ్లాడర్‌లో జమ అవుతుంది. ప్రస్తుతకాలంలో పిత్తాశయంలో రాళ్లు చాలా సాధారణ వ్యాధిగా మారాయి.


# బెండకాయ తింటే జరిగేది ఇదే...



బెండకాయ.. చాలా మంది ఇష్టపడే కూరగాయాల్లో ఇది కూడా ఒకటి. దీని గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన పని లేదు. దాదాపు ప్రతి ఇంటిలో వారంలో ఒక్కసారైనా బెండకాయలను వండుతుంటారు. తినడానికి రుచికరంగా ఉండే బెండకాయ ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు కలిగిస్తుందన్న సంగతి మీకు తెలుసా.. ఆ నిజాలు తెలిస్తే ఇకపై బెండకాయే మీ ఫేవరేట్ వెజిటేబుల్ కావడం ఖాయం. మన శరీరానికి కావాల్సిన ఎన్నో పోషకాలు బెండకాయలో ఉన్నాయి. విటమిన్ ఎ, విటమిన్ బి, విటమిన్ సి, విటమిన్ కె1 తో పాటు ఫైబర్, పొటాషియం, అయోడిన్ మరియు మెగ్నీషియం వంటి ఖనిజాలు ఉన్నాయి. వాటితో పాటు ఫినోలిక్ సమ్మేళనాలు, ఫ్లేవనాయిడ్లు ఉన్నాయి. అంతేకాదు బెండకాయలో కేలరీలు, కార్బోహైడ్రేట్లు తక్కువగా ఉంటాయి. ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. రక్తం గడ్డ కట్టడాన్ని బెండకాయలు నివారిస్తాయి. వీటిని తినడం వలన శరీరంలో ఉన్న చెడు బ్యాక్టీరియా తగ్గి.. మంచి బ్యాక్టీరియా పెరుగుతుంది. అదేవిధంగా కొలెస్ట్రాల్ లెవల్స్ కూడా కంట్రోల్ అవుతాయి. దీని వలన గుండె సంబంధిత సమస్యలకు దూరంగా ఉండొచ్చు. బెండకాయలను తింటే బాడీలో షుగర్ లెవల్స్ సైతం కంట్రోల్ అవుతాయి. ఇందులో ఉండే యాంటీ డయాబెటిక్ లక్షణాలు కార్బోహైడ్రేట్‌లను జీవక్రియ ఎంజైమ్ ల పరిమాణాన్ని తగ్గించి.. ఇన్సులిన్ ఉత్పత్తిని పెంచడానికి దోహదపడుతుందని తెలుస్తోంది.

# దీన్ని తాక్కే కదాని పడేస్తే అద్భుత లాభాలని కోల్పోతారు?

వెల్లుల్లి తొక్క ఆరోగ్యానికి చాలా రకాలుగా మేలు చేస్తుంది. మనకు పాదాల వాపు సమస్య ఉంటుంది. ఈ సమస్యని ఈజీగా తగ్గించడానికి మార్కెట్లో చాలా రకాల నూనెలు అందుబాటులో ఉన్నప్పటికీ, మీరు వెల్లుల్లి తొక్కను ఉపయోగించడం ద్వారా ఈ నొప్పి నుండి ఉపశమనం లభిస్తుంది. ఉదయం సాయంత్రం వెల్లుల్లి పొట్టులో తేనె వేసుకుని తీసుకుంటే ఆస్తమా నుంచి బయటపడొచ్చు. అలాగే కాళ్ల వాపుల నుండి కూడా వెల్లుల్లి పొట్టు రక్షిస్తుంది. ఇందుకోసం వెల్లుల్లి తొక్కను నీటిలో ఉడకబెట్టాలి. బాగా మరిగిన నీరు గోరు వెచ్చగా ఉన్నప్పుడు మీ పాదాలను ఆ నీటిలో ఉంచండి. క్రమంగా, పాదాల వాపు, నొప్పి నుండి ఉపశమనం పొందుతారు. జుట్టు రాలడం లేదా తెల్ల జుట్టు సమస్యతో బాధపడుతుంటే, వెల్లుల్లి తొక్క నీరు ప్రయోజనకరంగా ఉంటుంది. దీని కోసం, వెల్లుల్లి తొక్కను నీటిలో ఉడకబెట్టి, ఆపై ఈ నీటితో మీ జుట్టును కడగాలి. లేదా స్ప్రే బాటిల్‌లో పోసుకుని జుట్టుకు, మాడుకు బాగా స్ప్రే చేసుకోవాలి. చుండ్రు, పేండ్లు వంటి సమస్యలతో బాధపడేవారు వెల్లుల్లి పేస్ట్‌లో కొంచెం నీళ్లు కలిపి తలకు బాగా పట్టించాలి. మరొక పద్ధతి కూడా ఉంది. వెల్లుల్లి తొక్కను వేయించి పొడి చేసి కొబ్బరినూనెలో కలిపి జుట్టుకు రాసుకుంటే తెల్లజుట్టు వేరు నుండే నల్లగా మారడం ప్రారంభమవుతుంది. వెల్లుల్లి తొక్కను నీటిలో కాసేపు నానబెట్టి



ఆ తర్వాత ఈ నీటిని అలర్జీ ఉన్న ప్రాంతంలో అప్లై చేయండి. ఈ రెమెడీని ప్రతిరోజూ చేయడం వల్ల దురద సమస్య నుండి త్వరగా ఉపశమనం పొందుతారు. అంతే కాదు ఇందులోని యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు మొటిమలను తగ్గించడంలో కూడా మేలు చేస్తాయి. ఇంకా వెల్లుల్లి తొక్కను నీటిలో కాసేపు నానబెట్టి ఆ తర్వాత ఈ నీటిని అలర్జీ ఉన్న ప్రాంతంలో అప్లై చేయండి. ఈ రెమెడీని ప్రతిరోజూ చేయడం వల్ల దురద సమస్య నుండి త్వరగా ఉపశమనం పొందుతారు.

# వీటిని మామిడిపండ్లతో కలిపి తిన్నారంటే....

## విషంతో సమానమే...!



పండ్లకు రారాజు మామిడి. వేసవి వచ్చిందంటే చాలు.. అందరూ కూడా నోరూరించే మామిడిపండ్లను తెగ లాగించేస్తుంటారు. మామిడిలో విటమిన్ ఎ, సితో పాటు ఐరన్, పొటాషియం పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరానికి కావల్సినంత శక్తిని అందిస్తాయి. అయితే మామిడితో పాటు కొన్ని ఆహార పదార్థాలను తింటే.. కచ్చితంగా లేనిపోని అనారోగ్య సమస్యలను కొనితెచ్చుకున్నట్టే. మరి అవేంటంటే.? మామిడి పండ్లు తిన్న వెంటనే పెరుగు తినడం సరికాదని వైద్యులు చెబుతున్నారు. ఈ రెండింటిని కలిపి తినడం వల్ల ఎక్కువగా కార్బన్ డయాక్సైడ్ తయారయ్యి.. శరీరానికి చాలా సమస్యలు తెచ్చిపెడుతుందట. అలాగే మామిడితో పాటు మిరపకాయలు తిన్నా.. కడుపు, చర్మ వ్యాధులకు దారి తీస్తుందని వైద్యుల సూచన. మామిడి, కాకరకాయ కలిపి తినడం వల్ల వికారం, వాంతులు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలుగుతుందట. ఇక మామిడి తిన్న వెంటనే శీతల పానీయాలు తాగడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయని డాక్టర్లు చెబుతున్నారు. డయాబెటిక్ రోగులకు ఇది చాలా ప్రమాదకరమని అంటున్నారు.



# క్షమాపణలు చెప్పాల్సిందే!

కథానాయిక మెహరీన్ ఇటీవల 'ఎగ్‌ఫ్రీజింగ్' (గర్భధారణ కోసం అండాలను భద్రపరిచే విధానం) గురించి వివరిస్తూ సోషల్ మీడియాలో ఓ పోస్ట్ పెట్టింది. అయితే ఈ వీడియోపై కొన్ని వెబ్‌సైట్లలో తప్పుడు వార్తలు రాశారని, వారు వెంటనే క్షమాపణలు చెప్పాలని మెహరీన్ డిమాండ్ చేసింది. ఆమె మాట్లాడుతూ 'నేను పోస్ట్ చేసిన వీడియోను పూర్తిగా అర్థం చేసుకొని వార్తలు రాయాలి. ఇలా తప్పుడు సమాచారాన్ని ప్రజలకు చేరవేయడం క్షమించరాని నేరం. నేను ధైర్యం చేసి ఎగ్‌ఫ్రీజింగ్ అనే విధానం గురించి మాట్లాడాను. ఫ్రీజింగ్ ఎగ్స్ కోసం అమ్మాయిలు గర్భవతులు కావాల్సిన అవసరం లేదు. పిల్లలు అప్పుడే వద్దనుకునే వారికి ఈ విధానం బాగా ఉపయోగపడుతుంది. ఇలాంటి ప్రాథమిక అంశాల మీద అవగాహన లేకుండా ఇష్టానుసారంగా వార్తలు రాశారు. నేను గర్భవతినయ్యానని కూడా ప్రచారం చేశారు. ఇకనైనా తప్పుడు వార్తలను తొలగించి వెంటనే క్షమాపణలు చెప్పండి. లేకపోతే నేను చట్టపరంగా పోరాడుతా' అని హెచ్చరించింది. ప్రస్తుతం ఆమె కామెంట్స్ సోషల్‌మీడియాలో హాట్‌టాపిక్‌గా మారాయి.




# 'టాక్సిక్' లో మరో నటి. ?

'కేజీఎఫ్' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత కన్నడ స్టార్ హీరో యష్ చేస్తున్న చిత్రం 'టాక్సిక్'. యాశ్ 19గా తెరకెక్కనున్న ఈ సినిమాకు జాతీయ అవార్డు గ్రహీత గీతూ మోహన్ దాస్ దర్శకత్వం వహిస్తుండగా.. కేవీఎన్ ప్రొడక్షన్స్ నిర్మిస్తుంది. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రంలో మొదట యశ్‌కు జోడీగా సాయిపల్లవి నటించనున్నట్లు టాక్ నడిచింది. ఆ తర్వాత ఈ సినిమాలో బాలీవుడ్ స్టార్ నటి కరీనాకపూర్ ఎంపికైనట్లు తెలుస్తుంది. అయితే దీనిపై మేకర్స్ ఎటువంటి క్లారిటీ ఇవ్వలేదు. ఇదిలావుంటే తాజాగా ఈ మూవీకి సంబంధించి మరో వార్త వైరల్ అవుతుంది. ఈ చిత్రంలో బాలీవుడ్ నటి హ్యూమా ఖురేషీ కూడా ఎంపిక అయినట్లు తెలుస్తుంది. ఇప్పటికే ఈ విషయంపై హ్యూమా ఖురేషీని సంప్రదించగా.. ఖురేషీ ఒకే చెప్పినట్లు టాక్. గ్యాంగ్‌స్టర్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కనున్న ఈ సినిమాను వచ్చే ఏడాది ఏప్రిల్ 10న వరల్డ్ వైడ్‌గా విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ఇప్పటికే ప్రకటించింది.

# విజయ్ దేవరకొండ జోడీగా...



సినిమాల ఎంపికలో చాలా సెలెక్టివ్‌గా ఉంటుంది అగ్ర కథానాయిక సాయిపల్లవి. కథలో కొత్తదనం ఉంటేనే అంగీకరిస్తుంది. పాత్రలపరంగా కూడా ప్రతి చిత్రంలో వైవిధ్యాన్ని ప్రదర్శించాలని ప్రయత్నిస్తుంటుంది. అందుకే ఈ తమిళ సోయగానికి స్టార్ హీరోలకు ఉన్నంత క్రేజ్ ఉంది. ప్రస్తుతం ఈ భామ తెలుగులో నాగచైతన్య సరసన 'తండేల్' చిత్రంలో నటిస్తున్నది. తాజా సమాచారం ప్రకారం ఆమె విజయ్ దేవరకొండతో జోడీ కట్టబోతున్నదని తెలిసింది. ప్రస్తుతం విజయ్ దేవరకొండ మూడు చిత్రాలతో బిజీగా ఉన్నారు. దిల్ రాజు నిర్మాణంలో రవికిరణ్ కోలా దర్శకత్వంలో ఓ సినిమా తెరకెక్కుతున్నది. గ్రామీణ నేపథ్యంలో యాక్షన్ కథాంశమిది. ఇటీవల విజయ్ దేవరకొండ జన్మదినం సందర్భంగా విడుదల చేసిన ప్రచార చిత్రం అందరిలో ఆసక్తిని రేకెత్తించింది. ఈ సినిమాలో సాయిపల్లవిని కథానాయికగా ఎంపిక చేశారని సమాచారం. కథలోని కొత్తదనంతో పాటు తన పాత్ర ఛాలెంజింగ్‌గా అనిపించడంతో ఆమె ఈ సినిమాకు ఓకే చెప్పిందని అంటున్నారు. అయితే ఈ విషయంలో అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ప్రస్తుతం సాయిపల్లవి 'తండేల్'తో పాటు హిందీలో 'రామాయణ' చిత్రంలో నటిస్తున్న విషయం తెలిసిందే.



# జూలై 12న 'ఇండియన్2'?

కమల్‌హాసన్ కథానాయకుడిగా శంకర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'ఇండియన్2' చిత్రం గురించి ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజా సమాచారం ప్రకారం ఈ చిత్రాన్ని జూలై 12న పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేయబోతున్నారని తెలిసింది. ఈ విషయమై త్వరలో అధికారిక ప్రకటన రానుందని సమాచారం. కమల్‌హాసన్ కథానాయకుడిగా శంకర్ దర్శకత్వంలో 1996లో వచ్చిన సంచలన చిత్రం 'ఇండియన్'కు సీక్వెల్ ఇది. గత మూడేళ్ల నుంచి ఈ సినిమా ఎన్నో అవాంతరాలను అధిగమించి షూటింగ్‌ను పూర్తి చేసుకుంది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ జరుగుతున్నదని, నాణ్యత విషయంలో ఎక్కడా రాజీపడకుండా దర్శకుడు శంకర్ ఈ చిత్రాన్ని తీర్చిదిద్దారని మేకర్స్ చెబుతున్నారు. ఈ సినిమా సమకాలీన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో బలమైన సామాజిక సందేశంతో ఆకట్టుకుంటుందని చిత్ర బృందం పేర్కొంది. ఈ చిత్రంలో సిద్ధార్థ్, కాజల్ అగర్వాల్, రకుల్‌ప్రీత్‌సింగ్, ప్రియా భవానీ శంకర్, ఎస్.జె.సూర్య, బాబీ సింహా తదితరులు ముఖ్య పాత్రలను పోషిస్తున్నారు. అనిరుద్ రవిచందర్ సంగీతాన్నందిస్తున్నారు.

# కొత్త వ్యాపారంలోకి పేటీఎం....




ఫిన్‌టెక్ దిగ్గజం పేటీఎం కొత్త వ్యాపారంలోకి అడుగుపెడుతోంది. తన ప్లాట్ ఫాంలోని ఓపెన్ నెట్‌వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్ (ఓఎన్డీసీ) ద్వారా ఆటో రిక్షా బుకింగ్ సేవలను ప్రారంభించనుంది. ఢిల్లీ, బెంగళూరు, చెన్నై నగరాల్లో ఆటో రిక్షా రైడ్ లను అందించేందుకు రైడ్ హెయిలింగ్ మార్కెట్ లోకి అడుగుపెడుతుంది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం..స్మార్ట్ ఫోన్ వినియోగదారులందరికీ పరిచయం చేయనక్కర్లేని యాప్ పేటీఎమ్. దాదాపు ప్రతి ఒక్కరూ దీనిని ఉపయోగిస్తారు. ముఖ్యంగా డిజిటల్ పేమెంట్లు చేయడానికి వాడే నంబర్ వన్ యాప్ అని చెప్పవచ్చు. దీని యూజర్ల దేశంలో అధిక సంఖ్యలో ఉన్నారు. అయితే ఇటీవల ఆర్బీఐ ఆంక్షలతో పేటీఎం కుదేలైంది. అయినప్పటికీ తిరిగి పుంజుకునేందుకు పేటీఎం కొత్త వ్యాపారంలోకి అడుగు పెట్టడానికి సిద్ధమైంది. పెద్దసంఖ్యలో ఉన్న యూజర్లు తనకు ప్లస్ పాయింట్ మారే అవకాశం ఉందని భావిస్తోంది. ఈ కొత్త ఫీచర్ పరీక్షల స్థాయిలో ఉంది. చాలా తక్కువ మంది పేటీఎమ్ వినియోగదారులకు మాత్రమే అందుబాటులో ఉంది. ఇప్పటికే రైడ్ హెయిలింగ్ లో ఓలా, ఉబర్ ఆధిపత్యం చెలాయిస్తున్నాయి.

## అతిపెద్ద బ్యాంకింగ్ కుంభకోణం....





దేశంలో బ్యాంకింగ్ మోసాలు పెరిగిపోతున్నాయి. ఇప్పటికే విజయ్ మాల్యా, నీరవ్ మోదీలు పెద్ద ఎత్తున బ్యాంకు మోసాలకు పాల్పడగా, వారిపై కేసు ఇంకా కొనసాగుతూనే ఉంది. వారు విదేశాల్లో తలదాచుకుని తప్పించుకుని ఉన్నారు. ఇప్పుడు మరో బ్యాంకు కుంభకోణం చోటు చేసుకుంది. 34000 కోట్ల బ్యాంకు మోసం కేసులో డిహెచ్‌ఎఫ్‌ఎల్ మాజీ డైరెక్టర్ ధీరజ్ వాధవాన్‌ను సిబిఐ అరెస్టు చేసింది. ధీరజ్ వాధవాన్‌ను అరెస్టు చేసిన తర్వాత, ఢిల్లీలోని ప్రత్యేక కోర్టులో హాజరుపరచగా, కోర్టు అతన్ని జ్యుడీషియల్ కస్టడీకి పంపింది. వాధావన్ 17 రుణ బ్యాంకులతో ఈ మోసానికి పాల్పడ్డాడు. ఇది ఇప్పటివరకు దేశంలో అతిపెద్ద బ్యాంకింగ్ మోసం. 34,000 కోట్ల విలువైన 17 బ్యాంకుల కన్సార్టియం మోసానికి సంబంధించి సీబీఐ ఇప్పటికే కేసు నమోదు చేసింది. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఈ బ్యాంకుల కన్సార్టియంకు నాయకత్వం వహిస్తోంది. 2022లోనే బ్యాంకు మోసం కేసులో ధీరజ్ వాధావన్ పేరును సీబీఐ ఛార్జ్ షీట్‌లో చేర్చారు. అదే సమయంలో ఇది దేశ బ్యాంకింగ్ చరిత్రలో అతిపెద్ద మోసంగా పరిగణించబడుతుంది. ఇంతకు ముందు కూడా యెస్ బ్యాంక్ కుంభకోణం కేసులో ధీరజ్ వాధవాన్‌ను సీబీఐ అరెస్టు చేసింది. ప్రస్తుతం అతను ఈ కేసులో బెయిల్‌పై ఉన్నాడు. డిహెచ్‌ఎఫ్‌ఎల్ సిఎండి కపిల్ వాధావన్, డైరెక్టర్ ధీరజ్ వాధావన్ సహా మొత్తం 74 మంది, 57 కంపెనీలపై సిబిఐ న్యూఢిల్లీలోని ప్రత్యేక కోర్టు ఆఫ్ రౌస్ అవెన్యూ కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేసింది. 17 బ్యాంకుల్లో మోసానికి పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. సీఈవో హర్షిల్ మెహతా పేరును కూడా చార్జ్ షీట్‌లో చేర్చారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఫిర్యాదుపై దాఖలు చేసిన APIR, DHFL కపిల్ వాధావన్, డైరెక్టర్‌గా ఉన్న ధీరజ్ వాధావన్, ఇతర నిందితులతో కలిసి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నేతృత్వంలోని 17 బ్యాంకులతో మోసం చేయడానికి కుట్ర పన్నారని పేర్కొంది.

## స్మార్ట్‌ఫోన్ యూజర్లకు కేంద్రం కీలక హెచ్చరిక!




స్మార్ట్‌ఫోన్ యూజర్లకు కేంద్రం హెచ్చరికలు జారీ చేసింది. ఇండియన్ కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ ఆండ్రాయిడ్ ఆపరేటింగ్ సిస్టమ్‌లోని లోపాలతో ఫోన్ హ్యాకింగ్‌కు గురయ్యే ప్రమాదం ఉందని తెలిపింది. ఆయా లోపాలను ఆసరా చేసుకొని హ్యాకర్స్ సులభంగా ఫోన్‌ను తమ ఆధీనంలోకి తీసుకొని వ్యక్తిగత డేటాను ఆసరా చేసుకొని హ్యాకర్స్ చాలా సులభంగా ఫోన్‌ను కంట్రోల్‌లోకి తీసుకోవచ్చని.. డేటాను తస్కరించే అవకాశం ఉందని చెప్పింది. ఫ్రేమ్‌వర్క్, సిస్టమ్, గూగుల్ ప్లే సిస్టమ్ అప్‌డేట్‌లు, కెర్నల్, కెర్నల్ ఎల్‌టీఎస్, మీడియాటెక్ కాంపోనెంట్‌లు, ఆర్మ్ కాంపోనెంట్‌లు, క్వాల్‌కామ్ కాంపోనెంట్‌లతో సహా సిస్టమ్‌లోని వివిధ భాగాలలో లోపాలు ఉన్నాయని పేర్కొంది. దీన్ని అడ్డుకునేందుకు ఇండియన్ స్మార్ట్ ఆండ్రాయిడ్ యూజర్స్‌కి అప్‌డేట్‌ని విడుదల చేసినట్లు పేర్కొన్నారు. వెంటనే మొబైల్‌ని అప్‌డేట్ చేసుకోవాలని సూచించింది. దేశంలో చాలావరకు స్మార్ట్ మొబైల్స్ ఆండ్రాయిడ్ ఆపరేటింగ్ సిస్టమ్‌తోనే పని చేస్తున్నాయని సీఈఆర్టీ%-% ఇన్ చెప్పింది. ఇప్పటికీ పాత వెర్షన్‌లోనే ఉన్న స్మార్ట్ ఫోన్స్‌లోకి హ్యాకర్స్ సులభంగా ప్రవేశించి.. యూజర్‌కి తెలియకుండానే అందులోని విలువైన సమాచారాన్ని తస్కరిస్తారని పేర్కొంది. ఫొటోలు, యూపీఐ వివరాలు, ఇతరత్రా సమాచారం దొంగిలించవచ్చని చెప్పింది. ఆండ్రాయిడ్ ఆపరేటింగ్ సిస్టంలోని పలు లోపాలను తాజాగా గుర్తించినట్లు తెలిపింది. ఇవి ఆండ్రాయిడ్ యూజర్ల ప్రైవసీకి ముప్పుగా పరిణమిస్తాయని.. హానికరమైన సాఫ్ట్‌వేర్‌ని ఫోన్‌లో ఇన్‌స్టాల్ చేసే అవకాశం లేకపోలేదని హెచ్చరించింది. ఆండ్రాయిడ్ 12, ఆండ్రాయిడ్ 12ఎల్, ఆండ్రాయిడ్ 13, ఆండ్రాయిడ్ 14.. వెర్షన్లు వాడుతున్న స్మార్ట్‌ఫోన్ యూజర్లు అప్రమత్తంగా ఉండాలని.. కొత్త వెర్షన్‌తో అప్‌డేట్ చేసుకోవాలని సూచించింది. సైబర్ మోసాల ప్రమాదాన్ని తగ్గించడానికి, స్మార్ట్‌ఫోన్ వినియోగదారులు వెంటనే తమ పరికరాలను అప్‌డేట్ చేసుకోవాలని సూచించింది. గూగుల్ క్రోమ్‌పై సైతం హెచ్చరికలు చేసింది. లోపాలున్న వాటిలో విండోస్ 12.13.3కి ముందు ఆపిల్ ఐట్యూస్ వెర్షన్, క్రోమ్ డెస్క్‌టాప్‌లో 124.0.6367.201/.202 వెర్షన్‌లు, లీనక్స్‌లో 124.0.6367.201 ముందు వెర్షన్‌లు ఉన్నాయని.. వాటిని అప్‌డేట్ చేసుకోవాలని సూచించింది.

## క్రెడిట్ కార్డ్‌ల వల్ల నష్టాలు ఉన్నా.. ప్రయోజనాలు మాత్రం ఎన్నో.. అవేంటో తెలుసా?





మీరు క్రెడిట్ కార్డ్ వినగానే ముందుగా గుర్తుకు వచ్చేది ఏమిటి? అప్పుల ఊబి. ఒక్కోసారి ఇందులో చిక్కుకుంటే అప్పులు పెరుగుతూనే ఉంటాయి. వడ్డీ చాలా ఎక్కువ కాబట్టి మీరు దానిని చెల్లిస్తూనే ఉంటారు. క్రెడిట్ కార్డును సరిగ్గా ఉపయోగిస్తే, దాని ప్రయోజనాలు మరింత ఎక్కువగా ఉంటాయి. అయితే క్రెడిట్ కార్డు వాడకం వల్ల నష్టాలు ఉన్నప్పటికీ లాభాలు కూడా ఎన్నో ఉన్నాయి. మీరు కార్డు వాడకంబట్టి ఉంటుంది. సరిగ్గా వాడితే క్రెడిట్ కార్డుతో ఉన్నంత బెనిఫిట్స్ దేనిలో ఉండవు. మరి క్రెడిట్ కార్డ్ 7 ప్రయోజనాలు ఏమిటో తెలుసుకుందాం. అత్యవసర సమయాల్లో..: కు అకస్మాత్తుగా డబ్బు అవసరమైతే మీరు ఎవ్వరిని కూడా అప్పు అడగకుండానే క్రెడిట్ కార్డు ఉపయోగకరంగా ఉంటుంది. కార్డు నుంచి తీసుకున్న మొత్తాన్ని తిరిగి చెల్లించేందుకు సమయం కూడా ఉంటుంది. అటువంటి సమయాల్లో మాత్రమే క్రెడిట్ కార్డ్ చాలా ఉపయోగకరంగా ఉంటుంది. మెడికల్ ఎమర్జెన్సీ విషయంలో ఖాతాలో డబ్బు లేకపోతే, క్రెడిట్ కార్డ్ ద్వారా చెల్లింపు చేయవచ్చు. క్రెడిట్ కార్డ్‌లు, మీ యుటిలిటీ బిల్లులను చెల్లించడానికి, ఇతర చెల్లింపులు చేయడానికి, నగదును విత్‌డ్రా చేసుకునే సదుపాయాన్ని అందిస్తాయి. ఈ రోజుల్లో యూపీఐ ఆధారిత క్రెడిట్ కార్డ్‌లు కూడా బాగా ప్రాచుర్యం పొందాయి. దీని ద్వారా %రు=% కోడ్‌ని స్కాన్ చేయడం ద్వారా నేరుగా చెల్లింపు చేయవచ్చు. %జువీ×% ఎంపిక: షాపింగ్ చేసేటప్పుడు ఈఎంఐ ఎంపిక మీకు మంచి డీల్‌ను పొందవచ్చు. చాలా క్రెడిట్ కార్డ్‌లలో నో కాస్ట్ ఈఎంఐ ఎంపిక కూడా అందుబాటులో ఉంది. ఇందులో ఈఎంఐపై ఎలాంటి వడ్డీ చెల్లించాల్సిన అవసరం లేదు. ఇప్పుడు మీరు డెబిట్ కార్డ్‌లపై కూడా ఈఎంఐ పొందడం ప్రారంభించినప్పటికీ, డీల్స్‌లో నో కాస్ట్ ఈఎంఐ సౌకర్యం చాలా వరకు క్రెడిట్ కార్డ్‌లపై మాత్రమే అందుబాటులో ఉంటుంది. క్రెడిట్ చరిత్ర సిద్ధంగా ఉంది: మీరు రుణం తీసుకోవడానికి వెళ్లినప్పుడల్లా, బ్యాంకు ముందుగా మీ క్రెడిట్ చరిత్రను చూస్తుంది. క్రెడిట్ కార్డ్ అనేది ఒక రకమైన రుణం. అటువంటి పరిస్థితిలో మీరు దీన్ని ఎంత ఎక్కువగా ఉపయోగిస్తున్నారో మీ క్రెడిట్ చరిత్ర ఉంటుంది. మీరు ఒకటి కంటే ఎక్కువ క్రెడిట్ కార్డ్‌లను కలిగి ఉంటే మీ క్రెడిట్ చరిత్ర, బలంగా మారుతుంది. సేల్‌లో తగ్గింపు ఆఫర్ ప్రయోజనం: ఇ-కామర్స్ ప్లాట్‌ఫారమ్‌లలో విక్రయాల సమయంలో క్రెడిట్ కార్డ్‌లపై మంచి డీల్‌లు తరచుగా అందుబాటులో ఉంటాయి. వీటిలో డిస్కౌంట్లు లేదా క్యాష్‌బ్యాక్ ఆఫర్‌లు అందుబాటులో ఉన్నాయి. మీరు ప్రీ-పెయిడ్ ఆఫర్‌లపై 5-10% అదనపు తగ్గింపును కూడా పొందవచ్చు. అటువంటి పరిస్థితిలో మీరు ఒప్పందాల ప్రయోజనాన్ని కూడా పొందవచ్చు. ఉత్పత్తి ఇతర వాటి కంటే తక్కువ ధరకు అందుబాటులో ఉంటుంది. మీరు ఆ ఉత్పత్తిని కొనుగోలు చేయడంలో కొంత డబ్బు ఆదా చేస్తారని దీని అర్థం. బిల్లులు చెల్లించడానికి చాలా సమయం: వేర్వేరు క్రెడిట్ కార్డ్‌లలో చెల్లింపు చేసిన తర్వాత డబ్బును తిరిగి చెల్లించడానికి మీరు 30 రోజుల నుండి 45 రోజుల వరకు పొందుతారు.

## పోస్టాఫీసులో మహిళల కోసం బెస్ట్ స్కీమ్... తక్కువ సమయంలోనే ధనవంతులు...!



పోస్టాఫీసు పథకం తక్కువ సమయంలో మహిళలను ధనవంతులను చేస్తుంది. మహిళలు, బాలికలలో పెట్టుబడిని ప్రోత్సహించడానికి మహిళా సమ్మాన్ సేవింగ్ సర్టిఫికేట్ ప్రారంభించింది. ప్రభుత్వం మహిళల కోసం ఈ పథకాన్ని అమలు చేస్తోంది. మహిళలు 2025 సంవత్సరం వరకు ఈ పథకంలో పెట్టుబడి పెట్టవచ్చు. ఏ భారతీయ మహిళ అయినా, వయస్సుతో సంబంధం లేకుండా ఈ పథకం కింద ఖాతా తెరవడానికి పోస్టాఫీసు పథకం తక్కువ సమయంలో మహిళలను ధనవంతులను చేస్తుంది. మహిళలు, బాలికలలో పెట్టుబడిని ప్రోత్సహించడానికి మహిళా సమ్మాన్ సేవింగ్ సర్టిఫికేట్ ప్రారంభించింది. ప్రభుత్వం మహిళల కోసం ఈ పథకాన్ని అమలు చేస్తోంది. మహిళలు 2025 సంవత్సరం వరకు ఈ పథకంలో పెట్టుబడి పెట్టవచ్చు. ఏ భారతీయ మహిళ అయినా, వయస్సుతో సంబంధం లేకుండా ఈ పథకం కింద ఖాతా తెరవడానికి, పెట్టుబడి పెట్టడానికి అవకాశం లభిస్తుంది. ఇది కాకుండా పురుష సంరక్షకుడితో సహా చట్టబద్ధమైన లేదా సహజమైన తల్లిదండ్రులు మైనర్ బాలిక కోసం ఖాతాను తెరవగలరు. ఇది మీ కుమార్తె లేదా మీ ఆధ్వర్యంలోని ఏ ఇతర యువతి అయినా ఆర్థిక ఉత్పత్తులలో పెట్టుబడి పెట్టడానికి అవకాశాన్ని అందిస్తుంది. ఇంత వడ్డీ వస్తుంది: పథకం కింద మహిళా సమ్మాన్ సేవింగ్ సర్టిఫికెట్‌పై పెట్టుబడికి ఆదాయపు పన్ను చట్టం 80%జ% కింద మినహాయింపు ఉంది. పథకం కింద దానిపై వచ్చే వడ్డీపై పన్ను చెల్లించాల్సి ఉంటుంది. అంటే పన్ను ఆదా చేసే ఫిక్స్‌డ్ డిపాజిట్ వలె కాకుండా మీరు దాని వడ్డీపై పన్ను ప్రయోజనాలను పొందలేరు. వడ్డీ ఆదాయంపై టీడీఎస్ తీసివేయబడుతుంది. ఈ పథకం సంవత్సరానికి 7.5 శాతం వడ్డీని అందిస్తుంది. ఇది ప్రతి త్రైమాసికంలో ఖాతాలోకి వస్తుంది. కానీ వడ్డీ, మొత్తం అసలు మెచ్యూరిటీపై అందుబాటులో ఉంటుంది. 2 సంవత్సరాలలో ఆదాయం వస్తుంది: మీరు మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికేట్‌లో 2 సంవత్సరాల పాటు రూ. 2 లక్షలు పెట్టుబడి పెడితే, మెచ్యూరిటీపై రూ.2.32 లక్షలు పొందుతారు.

## సెల్‌ఫోన్ రీచార్జీ సెగలు



ప్రభుత్వ రంగాన్ని కుంగదీసి ప్రయివేటు టెలికాం కంపెనీలకు పట్టం కట్టడం వల్ల వినియోగదారులపై ఇప్పటికే విపరీత భారాలు పడుతున్నాయి. యాక్టివిటీ, వాయిస్‌కాల్, ఇంటర్నెట్ ఇలా రకరకాలుగా సేవలను విడదీసి బాదేస్తున్న ప్రయివేటు టెలికాం కంపెనీలు త్వరలోనే మరోమారు ధరల మోత మోగించనున్నాయి. సార్వత్రిక ఎన్నికలు ముగియగానే మొబైల్ ఫోన్ రీఛార్జీ బాదుడు షురూ చేయనున్నాయని ప్రముఖ బ్రోకరేజీ సంస్థ ఆక్సిస్ కాపిటల్ ఒక నివేదికలో తెలిపింది. ప్రస్తుత ధరలపై 25 శాతం వరకు అధికంగా పెంచాలని టెల్కోలు యోచిస్తున్నాయి. టెలికం పరిశ్రమలో పోటీ, టెక్నాలజీ కోసం పెట్టుబడులు పెరిగాయనే సాకుతో టారిఫ్ ధరల పెంపునకు ప్లాన్లు వేస్తున్నాయి. ప్రభుత్వ రంగ బిఎస్ఎన్ఎల్‌ను చావుదెబ్బ తీసినందున మరో ప్రత్యామ్నాయం లేదు కాబట్టి.. ధరలు పెంచినా భరించక తప్పని పరిస్థితిలో వినియోగదారులున్నారని, 25 శాతం వరకు మోత మోగించవచ్చునన్న ధీమాతో ప్రయివేటు టెల్కో సంస్థలున్నట్లు తెలుస్తోంది. జూన్ 1 నాటికి దేశంలో ఏడు దశల్లో సార్వత్రిక ఎన్నికలు పూర్తి కానున్నాయి. జూన్ 4న ఓట్లను లెక్కించనున్నారు. ఆ తర్వాత ఛార్జీల పెంపును ప్రకటించాలని టెలికం కంపెనీలు యోచిస్తున్నాయి. చివరి సారిగా 2021 డిసెంబర్‌లో దాదాపు 20 శాతం టారీఫ్‌లను పెంచాయి. 2023 ముగింపు నాటికి వొడాఫోన్ ఐడియా 19.3 శాతం, భారతీ ఎయిర్‌టెల్ 33 శాతం, రిలయన్స్ జియో 39.7 శాతం చొప్పున మార్కెట్ వాటాను కలిగి ఉన్నాయి. జియో మార్కెట్లోకి వచ్చిన సమయంలో రూ.149కే అన్‌లిమిటెడ్ ఉచిత కాల్స్, డేటాను అందించింది. ప్రస్తుతం ఈ ప్లాన్‌ను ధరను రూ. 209కి చేర్చింది. ఇదే బాటలో మిగితా ప్రయివేటు టెల్కోలు ప్రయాణించాయి. చాపకింద నీరులా దాదాపుగా మూడు, నాలుగు సార్లు పెంచాయి.

## మాకూ మోడీ లాంటి లీడర్ కావాలి



పాక్-అమెరికన్ వ్యాపారవేత్త సాజిద్ తరార్ భారత ప్రధాని నరేంద్ర మోడీపై ప్రశంసలు కురిపించారు. మోడీ భారత్‌ను నూతన శిఖరాలకు తీసుకెళ్లిన బలమైన నాయకుడని కొనియాడారు. మూడోసారి కూడా మోడీ దేశ ప్రధానిగా తిరిగి వస్తారని తెలిపారు. పాకిస్థాన్‌కు కూడా మోడీ లాంటి నాయకుడు రావాలని ఆశిస్తున్నట్టు తెలిపారు. మోడీ కేవలం భారత్‌కు మాత్రమే గాక ప్రపంచానికి సైతం నాయకుడని చెప్పారు. తాజాగా ఆయన ఓ ఇంటర్వ్యూలో భాగంగా మాట్లాడారు. 'మోడీ పుట్టుకతోనే గొప్ప లీడర్. ప్రతికూల పరిస్థితుల్లో పాకిస్థాన్‌లో పర్యటించిన ఏకైక ప్రధాని ఆయనే. పాకిస్థాన్‌తోనూ చర్చలు జరిపి త్వరలోనే వాణిజ్యం ప్రారంభిస్తారని ఆశిస్తున్నా' అని తెలిపారు. పాక్ శాంతి యుతంగా ఉండటం భారత్‌కు కూడా మంచిదేనని చెప్పారు. భారతదేశానికి తదుపరి ప్రధాని మోడీ అని ప్రతిచోటా రాసి ఉందన్నారు. భారతదేశం అతిపెద్ద ప్రజాస్వామ్యం దేశమని తరార్ అన్నారు. అక్కడ మోడీకి ఉన్న ప్రజాదరణను చూస్తున్నానని, 2024లో భారత్ ఎదుగుదల అద్భుతంగా ఉందని వెల్లడించారు.

# స్వాతీ మాలీవాల్‌పై దాడి ఘటన..

# బిభవ్‌కుమార్‌కు మహిళా కమిషన్ సమన్లు

న్యూఢిల్లీ: ఆమ్ ఆద్మీ పార్టీ రాజ్యసభ సభ్యురాలు స్వాతీమాలీవాల్‌పై దాడి కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ పీఏ బిభవ్ కుమార్‌కు జాతీయ మహిళా కమిషన్ గురువారం సమన్లు జారీ చేసింది. మే 17న అంటే శుక్రవారం ఉదయం 11 గంటలకు మహిళా ప్యానెల్ ముందు హాజరు కావాలని ఆయనను ఆదేశించింది. మీడియాలో వచ్చిన కథనాల ఆధారంగా ఈ కేసును సుమోటోగా స్వీకరించినట్టు , బిభవ్‌కు రాసిన లేఖలో జాతీయ మహిళా కమిషన్ స్పష్టం చేసింది. మరి మహిళా ప్యానెల్ ఎదుట బిభవ్ హాజరు అవుతారా లేదా అనే అంశంపై ఇంకా స్పష్టత రాలేదు. మరోవైపు ఆప్ కన్వీనర్ , ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ ప్రస్తుతం ఉత్తరప్రదేశ్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. కేజ్రీవాల్‌తోపాటు బిభవ్ కుమార్ కూడా లఖ్‌నవ్ వెళ్లిన సంగతి తెలిసిందే.



**కేజ్రీవాల్ మౌనం**

ఈ దాడి ఘటనపై మీడియా నుంచి ఎదురైన ప్రశ్నకు ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ మౌనం వహించగా, ఆ పార్టీ నేత సంజయ్ సింగ్ మైక్ తీసుకుని ఎదురు ప్రశ్నలు వేశారు. ఉత్తరప్రదేశ్‌లో విపక్ష ఇండియా కూటమి భాగస్వామి ఎస్పీ అధినేత అఖిలేశ్ యాదవ్‌తో కలిసి కేజ్రీవాల్ మీడియా సమావేశంలో పాల్గొన్నారు. వారి పక్కడే సంజయ్ మాట్లాడుతూ మణిపూర్ సంఘటనను గుర్తు చేశారు. " మణిపూర్‌లో ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించారు. లైంగిక దౌర్జన్యం కేసులో జేడీఎస్ నేత ప్రజ్వల్ రేవణ్ణ ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు. మరి వాటి సంగతి ఏమిటి ? దేశ రాజధానిలో జంతర్‌మంతర్ వద్ద మహిళా రెజ్లర్లు చేపట్టిన నిరసనలో అప్పుడు ఢిల్లీ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్‌గా ఉన్న స్వాతి మాలీవాల్ మద్దతు ప్రకటించారు. అప్పుడు ఆమెను పోలీస్‌లు ఈడ్చేశారు. కొట్టారు. వీటన్నింటిపై కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ మౌనంగా ఉంది. ఆప్ ఒక కుటుంబం. మా పార్టీ తన వైఖరి స్పష్టం చేసింది. నేను లేవనెత్తిన అంశాలపై ప్రధాని మోడీ , బీజేపీ సమాధానం చెప్పాలని కోరుతున్నాను. రాజకీయాలు చేయకండి " అని ఘాటుగా బదులిచ్చారు. మాలీవాల్‌పై బిభవ్ కుమార్ దాడి చేసిన మాట నిజమేనని సంజయ్ వెల్లడించారు.

**బీజేపీ విమర్శ**

ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ గురువారం యూపీ పర్యటనకు వెళ్లగా, ఆయన పక్కన కుమార్ ఉన్నారంటూ బీజేపీ ఆరోపించింది. దానికి సంబంధించిన ఒక ఫోటోను పోస్ట్ చేసింది. తన నివాసంలో జరిగిన దాడి ఘటన వెనుక కేజ్రీవాల్ ఉన్నారనేది స్పష్టం అవుతోందని విమర్శించింది. దాడి జరిగి నాలుగు రోజులు అవుతున్నా బిభవ్‌పై ఎందుకు కేసు నమోదు చేయలేదని ప్రశ్నించింది.

**స్వాతీమాలీవాల్‌కు ప్రియాంక మద్దతు**

స్వాతీ మాలీవాల్‌పై జరిగిన దాడిని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ తీవ్రంగా ఖండించారు. ఆమెకు వ్యతిరేకంగా ఎలాంటి దాడి జరిగినా తాను ఖండిస్తానని చెప్పారు. ఎక్కడైనా ఏ మహిళపైనైనా దౌర్జన్యం జరిగినప్పుడు తాను పార్టీలకు అతీతంగా బాధితురాలి పక్షాన ఉంటానని ప్రియాంక స్పష్టం చేశారు. ఈ విషయంలో ఆప్ చర్చించుకుని ఒక నిర్ణయానికి రావాలని ఆమె సూచించారు. ఈ విషయం వారికే విడిచిపెడుతున్నానని ఆమె చెప్పారు.

# ప్రత్యేక కోర్టు విచారణకు స్వీకరిస్తే...

# ఈడీ అరెస్ట్ చేయొద్దు : సుప్రీం

న్యూఢిల్లీ: మనీలాండరింగ్ కేసుల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అరెస్ట్ ప్రక్రియకు సంబంధించి సుప్రీం కోర్టు గురువారం కీలక ఉత్తర్వులు వెలువరించింది. మనీలాండరింగ్ ఫిర్యాదుపై ప్రత్యేక కోర్టు విచారణకు స్వీకరించిన తరువాత ఆ కేసులో నిందితుడిని ఈడీ అధికారులు అరెస్ట్ చేయకూడదని వెల్లడించింది. ఒకవేళ సదరు నిందితుడిని కస్టడీలోకి తీసుకోవాలంటే దర్యాప్తు సంస్థ (ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ) ప్రత్యేక కోర్టు అనుమతి తీసుకోవాల్సిందేనని స్పష్టం చేసింది. " పీఎంఎల్ఏ చట్టం సెక్షన్ 44 కింద దాఖలైన మనీలాండరింగ్ ఫిర్యాదులను ప్రత్యేక కోర్టు విచారణకు స్వీకరిస్తే కనుక, ఆ కేసుల్లో నిందితుడిగా చూపించిన వ్యక్తిని సెక్షన్ 19 కింద అరెస్ట్ చేసే అధికారం ఈడీకి ఉండదు. ఈ కేసులో ప్రత్యేక కోర్టు జారీ చేసిన సమన్లకు నిందితుడు న్యాయస్థానం ఎదుట హాజరైతే దాన్ని కస్టడీలో ఉన్నట్టుగా పరిగణించకూడదు. ఒకవేళ తదుపరి విచారణ కోసం ఆ వ్యక్తిని ఈడీ కస్టడీకి తీసుకోవాలనుకుంటే అప్పుడు దర్యాప్తు సంస్థ ప్రత్యేక కోర్టులో దరఖాస్తు చేసుకోవాలి. దీనిపై న్యాయస్థానం విచారణ జరుపుతుంది. ఈడీ కారణాలతో కోర్టు సంతృప్తి చెందితేనే కస్టోడియల్ విచారణకు అనుమతిస్తుంది " అని సుప్రీం కోర్టు ధర్మాసనం వెల్లడించింది.



మనీలాండరింగ్ కేసుల్లో ఈడీ స్వాధీనం చేసుకున్న మెటీరియల్ ఆధారంగా ఓ వ్యక్తి నేరానికి పాల్పడ్డాడని దర్యాప్తు సంస్థ విశ్వసిస్తే అప్పుడు సెక్షన్ 19 కింద నిందితుడిని అరెస్ట్ చేసే అధికారం ఉంటుంది. అయితే అరెస్టుకు గల కారణాలను ఈడీ సదరు వ్యక్తికి వీలైనంత త్వరగా తెలియజేయాల్సి ఉంటుంది.

# ఏసీబీ వలలో అవినీతి వ్యవసాయ అధికారి

**నర్సాపూర్:** ఏసీబీ వలకు నర్సాపూర్ పట్టణ వ్యవసాయాధికారి గురువారం చిక్కాడు. బాదితుడు నిజామాబాద్ జిల్లా బోధన్ మండలం సాలూర క్యాంప్ గ్రామానికి చెందిన వంగ నరేన్ ఎంఎస్ శివశక్తి ట్రేడ్ లైసెన్స్ నర్సాపూర్ పేరుతో ఫార్వార్డ్ చేయడం కోసం నర్సాపూర్ మండల వ్యవసాయాధికారి అనిల్ కుమార్ కు దరఖాస్తు చేసుకున్నారు. ఇందుకోసం మండల వ్యవసాయాధికారి అనిల్ కుమార్ రూ.30వేలు లంచం ఇవ్వాలని డిమాండ్ చేశాడు. దీంతో విసుగు చెందిన బాదితుడు వంగ నరేన్ ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. నర్సాపూర్ వ్యవసాయ కార్యాలయంలో బాదితుని నుంచి లంచం తీసుకుంటున్న క్రమంలో ఏసీబీ అధికారులు ఏసీబీ డిఎస్పీ మెదక్ రేంజ్ కె.సుధార్శన్, ఇన్స్పెక్టర్లు వెంకట రాజాగౌడ్, రమేష్ లు పట్టుకున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా ఏసీబీ డిఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుతం ఏవో అనిల్ కుమార్ హైదరాబాద్ యాంటీ కరప్షన్ బ్యూరో అధికారుల అదుపులో ఉన్నట్లు తెలిపారు.



# మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి భవనాన్ని స్వాధీనం చేసుకున్న ఆర్టీసి



హైదరాబాద్: హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం బకాయిలను చెల్లించనందున విష్ణుజిత్ ఇన్ఫ్రా డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ తో చేసుకున్న అద్దె ఒప్పందాన్ని రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టిఎస్ ఆర్టీసి) యాజమాన్యం రద్దు చేసుకుంది. అందులో భాగంగా నిజామాబాద్ జిల్లా ఆర్మూరు బస్‌స్టేషన్ సమీపంలోని ఆర్టీసి స్థలంలో ఉన్న జీవన్ రెడ్డి మాల్ అండ్ మల్టీప్లెక్స్ భవనాన్ని గురువారం సాయంత్రం ఆ సంస్థ స్వాధీనం చేసుకుంది. ఆర్టీసికి చెందిన 7,059 చదరపు గజాల భూమిని 33 సంవత్సరాలకు విష్ణుజిత్ ఇన్ఫ్రా డెవలపర్స్ కంపెనీ బిల్ట్ ఆపరేట్ ట్రాన్స్‌ఫర్(బిఓటీ) కింద 01.06.2013న లీజుకు తీసుకుంది. వారి నుంచి 2017లో విష్ణుజిత్ ఇన్ఫ్రా డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీని మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి సతీమణి రజితారెడ్డి టేక్ ఓవర్ చేసుకొని షాపింగ్ మాల్‌కు జీవన్ రెడ్డి మాల్ అండ్ మల్టీపెక్స్‌గా పేరుపెట్టారు. ఒప్పందం ప్రకారం ఆ కంపెనీ సకాలంలో అద్దె చెల్లించలేదు. ఈ నేపథ్యంలోనే ఆర్టీసి కోర్టును ఆశ్రయించింది. ఈ నేపథ్యంలో హైకోర్టు ఆర్టీసికి అనుకూలంగా తీర్పునిచ్చింది. ఈ నేపథ్యంలో కోర్టు ఆదేశాలిచ్చి నెల రోజుల గడువు పూర్తయిన మొత్తం బకాయిలను విష్ణుజిత్ ఇన్ఫ్రా డెవలపర్స్ కంపెనీ చెల్లించలేదు. ఇప్పటివరకు రూ.2.51 కోట్ల అద్దెకు సంబంధించి బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే విష్ణుజిత్ ఇన్ఫ్రా డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు టర్మినేషన్ ఆర్డర్ ఇచ్చి భవనాన్ని టిఎస్ ఆర్టీసి స్వాధీనం చేసుకుంది.

# అన్ని రకాల ధాన్యానికి రూ.500 బోనస్ ఇవ్వాలి

హైదరాబాద్: రాష్ట్రంలో అన్ని రకాల వరిధాన్యానికి ప్రభుత్వం బోనస్ ప్రకటించాలని తెలంగాణ రైతుసంఘం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. కేవలం సన్న వడ్లకు మాత్రమే క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తామని ప్రభుత్వం చెప్పినట్లు ప్రచారం జరుగుతున్నదని . దీంతో రైతాంగంలో గందరగోళ వాతావరణం ఏర్పడిందని రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సుదర్శన్‌రావు తెలిపారు. రైతాంగం పండించే అన్ని రకాల వడ్లకు క్వింటాల్‌కు రూ. 500 బోనస్ ఇవ్వాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల మ్యానిఫెస్టోలో వడ్లకు క్వింటాల్‌కు రూ. 500 బోనస్ ఇస్తామని ప్రకటించిందని, ఇప్పుడు కేవలం సన్న వడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామనడం విడ్డూరంగా ఉందన్నారు. వడ్లు పండించే రైతులలో 80 శాతం దొడ్డు వడ్లు, 20 శాతం సన్న వడ్లును పండిస్తున్నారని, ఇందులో అత్యధికం సన్న చిన్నకారు రైతులే ఉన్నారని తెలిపారు. రైతాంగానికి నష్టం జరగకుండా వడ్ల పండించిన అందరికి ఒకే రకంగా బోనస్ చెల్లించాలన్నారు. ప్రస్తుతం కొనుగోలు చేస్తున్న యాసంగి పంటలకు కూడా వర్తింప చేయాలన్నారు. రైతాంగం గందరగోళానికి లోనూ కాకుండా ఉండేందుకు ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన విడుదల చేయాలని తెలిపారు. వడ్లు పండించే రైతులందరికి ఒకే రకమైన బోనస్ చెల్లించని పక్షంలో రైతాంగాన్ని కూడగట్టి ఆందోళనా పోరాటాలు నిర్వహిస్తామని సుదర్శన్‌రావు హెచ్చరించారు.



# ఆర్టీసి బస్సుపై దాడి చేసి అద్దాలు పగులగొట్టిన

హైదరాబాద్: హైదరాబాద్ పరిధిలో బైకులపై వచ్చిన కొందరు దుండగులు ఆర్టీసి బస్సుపై దాడి చేశారని, పోలీస్ వారి సహకారంతో వారిపై హిస్టరీ షీట్స్ తెరుస్తామని టిఎస్ ఆర్టీసి ఎండి విసి సజ్జనార్ పేర్కొన్నారు. బస్సుపై దాడికి సంబందించిన వీడియోను ట్విట్టర్ వేదికగా పోస్ట్ చేసిన ఆయన ఈ ఘటనపై తీవ్రంగా స్పందించారు. హైదరాబాద్ శివారులోని రాచలూరు గేట్ వద్ద కల్వకుర్తి డిపోనకు చెందిన టిఎస్ ఆర్టీసి బస్సుపై కొందరు దుండగులు బైక్‌లపై వచ్చి దాడి చేశారని, ఈ ఘటనలో బస్సు అద్దాలు ధ్వంసమయ్యాయని, అదృష్టవశాత్తు బస్సులోని ప్రయాణికులంతా క్షేమంగా ఉన్నారని ఆయన తెలిపారు. ప్రజలను నిత్యం సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చుతున్న తమ బస్సులపై ఎలాంటి కారణం లేకుండా దాడులు చేయడాన్ని టిఎస్ ఆర్టీసి యాజమాన్యం ఏమాత్రం సహించదని ఆయన హెచ్చరించారు. ఆర్టీసి బస్సుపై దాడిని తీవ్రంగా పరిగణిస్తున్నామని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక ఆర్టీసి బస్సులు ప్రజల ఆస్తి అని, వాటిని సంరక్షించుకోవాల్సింది కూడా ప్రజలేనని ఆయన పేర్కొన్నారు. ప్రజల ఆస్తిపై దాడులు చేయడం శ్రేయస్కరం కాదని, పోలీస్ శాఖ సహకారంతో నిందితులపై హిస్టరీ షీట్స్ కూడా తెరుస్తామని, బస్సు డ్యామేజీ ఖర్చులను వారి నుంచి వసూలు చేస్తా మని విసి సజ్జనార్ స్పష్టం చేశారు. ఈ ఘటనపై మహేశ్వరం పోలీస్‌స్టేషన్‌లో ఆర్టీసి అధికారులు ఫిర్యాదు చేశారు.

# రైతుల హామీలు నెరవేర్చని అసమర్ధ సీఎం రేవంత్ రెడ్డి.. మాజీ మంత్రి సబిత



మహేశ్వరం : రైతులకు ఇచ్చిన ఒక్క హామీ నెరవేర్చని అసమర్ధ సీఎం రేవంత్ రెడ్డి అని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. రాష్ట్రవ్యాప్త నిరసనకు అధినేత కేసీఆర్ పిలుపు మేరకు మహేశ్వరం నియోజకవర్గంలోని మహేశ్వరం గేట్ శ్రీశైలం రహదారిపై సబితా ఇంద్రారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ%ౌ% పార్లమెంటు ఎన్నికలు ముగిసిన తెల్లారే వరి ధాన్యానికి క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ చెల్లిస్తానని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి.. ఇప్పుడు సన్న వడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామనడం రాష్ట్ర రైతాంగాన్ని మరోసారి వంచించడం, మోసం చేయడం, దగా చేయడమేనని విమర్శించారు. రాష్ట్రంలో 90శాతం రైతులు దొడ్డు వడ్లనే పండిస్తారు. ఈ విషయం తెలిసి కూడా రాష్ట్ర ప్రభుత్వం ఇట్లా ఎట్లా ప్రకటిస్తది ? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సన్న వడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామనడం ద్వారా తెలంగాణ రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి వంచించిందన్నారు. ఓట్లు డబ్బాలో పడంగనే కాంగ్రెస్ వాళ్లకు రైతుల అవసరం తీరిందన్నారు. అందుకే నాలిక మల్లేసి ఎప్పటి మాదిరిగానే నయవంచనకు పూనుకున్నారన్నారు. ఇదే సన్న వడ్లకు మాత్రమే అనే మాట ఎన్నికలకు ముందు గనుక చెప్పింటే కాంగ్రెస్ పార్టీని రైతులు తుక్కు తుక్కు చేసేవాళ్లన్నారు. ఇప్పటికీ ప్రజలు ఆగ్రహంతోనే ఉన్నారన్నారు. రైతు బంధు, రైతు భరోసా ఇయ్యకుండా రైతాంగాన్ని అన్ని రకాలుగా కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తుందన్నారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు రైతుల పక్షాన నిలబడి కొట్లాడాలని పిలుపునిచ్చారు. ఇప్పటికీ కొనుగోలు కేంద్రాల్లో వడ్లను కొనడానికి నిర్లక్ష్యం వహిస్తూ రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం ఏడిపిస్తూ గోస పుచ్చుకుంటున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భారీగా బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

# టిపిసిసి రేసులో నేను కూడా ఉన్నా: మహేశ్ కుమార్ గౌడ్

హైదరాబాద్: టిపిసిసి రేసులో తాను కూడా ఉన్నానని ఎమ్మెల్సీ, పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. త్వరలోనే కాంగ్రెస్ హైకమాండ్ తెలంగాణకు కొత్త చీఫ్‌ను నియమిస్తుందని ఆయన అన్నారు. గురువారం గాంధీ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ పదవి కోసం ఎవరి ప్రయత్నాలు వారు చేసుకుంటున్నారన్నారు. సామాజిక కోణంతో సంబంధం లేకుండా సమర్థులకే రాష్ట్ర అధ్యక్ష పదవి దక్కుతుందన్నారు. అనుభవం, సీనియార్టీని దృష్టిలో పెట్టుకొని పిసిసి చీఫ్ ఎంపిక ఉంటుందన్నారు. బిఆర్ఎస్ నేతలు సిగ్గు లేకుండా ధర్నాలు చేస్తున్నారన్నారు. రైతులకు సంకెళ్లు వేసింది మీరు కాదా? మీ పాలనలో రైతులకు గజ దొంగల్లా బేడీలు వేశారని ఆయన ఆరోపించారు. పదేళ్లల్లో రైతులకు మీరు ఏం చేశారు? నేరెళ్ల ఘటన ఎవరి హయాంలో జరిగింది? వరి వేస్తే ఉరి అన్నది ఎవరు? రైతులను వరి సాగు వద్దని చెప్పి కెసిఆర్ తన ఫాంహౌస్‌లో వరి వేసుకోలేదా? కెసిఆర్ మాదిరిగా రైతుల విషయంలో మోసం చేసే సర్కార్ మాది కాదని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు.



# కేజ్రీవాల్‌కు ఎటువంటి మినహాయింపులు ఇవ్వలేదు

న్యూఢిల్లీ: సార్వత్రిక ఎన్నికల కోసం ప్రచారం చేసేందుకు ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్ మంజూరు చేయడంలో తాము ఎటువంటి మినహాయింపులు ఇవ్వలేదని సుప్రీంకోర్టు గురువారం స్పష్టం చేసింది. తీర్పుకు సంబంధించి విమర్శనాత్మక విశ్లేషణను ఆహ్వానిస్తామని కూడా సుప్రీంకోర్టు తెలిపింది. ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్‌కు సంబంధించి కొందరు చేసిన ప్రకటనలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఇడి), కేజ్రీవాల్ తరఫు న్యాయవాది వాద ప్రదివాదనలు చేయడానికి ప్రయత్నించగా వాటిని పరిగణనలోకి తీసుకోవడానికి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం నిరాకరించింది. ఎవరికీ ఎటువంటి ఎటువంటి మినహాయింపులు ఇవ్వలేదు. మధ్యంతర బెయిల్ ఇవ్వడానికి గల న్యాయపరమైన కారణాలను మా ఉత్తర్వులో పొందుపరిచాము. మా తీర్పుపై విమర్శనాత్మక విశ్లేషణను ఆహ్వానిస్తాము అని ధర్మాసనం స్పష్టం చేసింది. ఇడి తరఫున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా ఎన్నికల ప్రచారం సందర్భంగా కేజ్రీవాల్ చేస్తున్న వ్యాఖ్యలపై అభ్యంతరం తెలిపారు. ఆప్‌కు ఓటేస్తే తాను జూన్ 2న మళ్లీ తీహార్ జైలుకు వెళ్లనవసరం లేదని కేజ్రీవాల్ చేస్తున్న ప్రసగాలను ఆయన ప్రస్తావించారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ అది ఆయన(కేజ్రీవాల్) ఊహ..దానిపై మేమేమీ చెప్పలేము అని ధర్మాసనం తెలిపింది.



Printed, Published and owned by **VISHWANATH V**, Printed at S A Printers D No 3 92 Shed No 2, Sy No 45 and 49, Sadashiv Nagar Narapally Village, Ghatkesar Mandal, Medchal - Malkajgiri District, Telangana - 501301.
and Published from D.No. 5-87, Near Gandhi Statue, Aliyabad, Shamirpet (M) - 500 078, Medchal-Malkajgiri District, Telangana State.
Editor : **VISHWANATH V**, **RNI Regd. No. TELTEL/2023/86207**, Phone No. 8977598262, Email Id : reportervishwanath@gmail.com